RNI NO : TELTEL/2023/89146

Telugu Daily

శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగుదినపత్రిక సంపుటి :3 సంచిక:259 శనివారం 07 నవంబర్ 2026 పేజీలు :8 వెల రూ.5

Published from : Karimnagar Circulated to : Adilabad, Warangal, Hyderabad, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy

రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్న వారికి

శెనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.

77309 83966 98491 98098



నేటి నుంచి మూడు రోజులు సీఎం కొడంగల్ పర్యటన

- రూ.9100కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 6:
నేటినుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పో ప్రారంభిస్తారు. మొత్తం రూ.9,100 కోట్లతో

మిగతా 2వ పేజీలో..

కరువులోనూ రాజకీయాలా? కాంగ్రెస్ సర్కారుపై హరీశ్ రావు ఫైర్

- ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కరువు మండలాల ప్రకటనపై విమర్శ
- మెదక్ జిల్లాకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపణ
- నర్సాపూర్‌లో 16 వేల మందికి అందని రుణమాఫీ
- విద్యుత్ కోతలతో ఎండుతున్న పంటలు
- సింగూరు నీళ్లు ప్రజలకు ఇవ్వకుండా బీరు కంపెనీలకు తరలిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణ



సంగారెడ్డి:
కరువు పరిస్థితులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కరువు మండలాల గుర్తింపులో ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలను ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. మెదక్ జిల్లాలో ఒక్క మండలాన్నే కరువు ప్రాంతంగా ప్రకటించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 27 శాతం, కౌడిపల్లిలో 13 శాతం, చిలిపిచెడ్‌లో 39 శాతం తక్కువ వర్షపాతం నమోదైనా కరువు మండలాలుగా గుర్తించలేదని పేర్కొన్నారు. కరువు అంచనాకు సరైన కమిటీని కూడా ఏర్పాటు చేయలేదని

మిగతా 2వ పేజీలో..



రోడ్డెక్కుతున్న అంతర్గత విభేదాలు

హస్తం పార్టీలో అసంతృప్తి సెగలు

- కాంగ్రెస్‌లో కట్టుతప్పిన క్రమశిక్షణ
- సీఎం రేవంత్ వైఖరిపై సొంత పార్టీ ఎమ్మెల్యేల విమర్శలు
- నిధులు, పదవుల పంపిణీపై నేతల అసహనం
- మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య ముదురుతున్న ఆధిపత్య పోరు
- పార్టీ అంతర్గత విభేదాలపై రాజకీయ వర్గాల విశ్లేషణ

హైదరాబాద్, నవంబర్ 6:
తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు రోజురోజుకూ బహిరంగమవుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా నేతల మధ్య సమన్వయం కొరవడటంతో పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. ప్రతిపక్షాలను ఎదుర్కోవాల్సిన సొంత పార్టీ నాయకులే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వైఖరిని, ప్రభుత్వ నిర్ణయాలను బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు పార్టీలో నెలకొన్న అసంతృప్తికి అద్దం పడుతున్నాయి.
నిధులు, పదవుల కేటాయింపుపై నేతల అసహనం అధికార పార్టీలో విభేదాలను మరింత పెంచుతోంది. పార్టీలో పాత నాయకులకు తగిన గుర్తింపు, పదవులు దక్కడం లేదని, కొత్తగా వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. మరోవైపు జడ్చర్లకు నిధులు కేటాయించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. అసెంబ్లీ లోపల, బయట పలువురు ఎమ్మెల్యేలు ప్రభుత్వ నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తుండటం పార్టీలో నెలకొన్న

మిగతా 2వ పేజీలో..

ఆదాయ లక్ష్యాలు సాధించాలి

- ఆదాయ వనరుల బలోపేతానికి సమగ్ర కార్యాచరణ
- రాష్ట్ర ఆదాయ సమీకరణ వేగవంతంపై ప్రత్యేక దృష్టి
- ల్యాండ్ పూలింగ్, పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ, ప్రభుత్వ ఆస్తుల సమర్థ వినియోగంపై ప్రత్యేక దృష్టి
- దరఖాస్తుల సత్వర పరిష్కారానికి వారాల వారీగా లక్ష్యాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



3

బీసీ స్టడీ సర్కిళ్లలో స్టైపెండ్ పెంపు

- సివిల్స్ కోచింగ్ అభ్యర్థులకు నెలకు రూ.7 వేలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2

పంచాయతీల సొంత ఆదాయం వాటి ఖాతాల్లోనే

- చట్ట సవరణ అమలుకు ఉత్తర్వులు జారీ
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హర్షం

2

ఓబీసీ క్రీమీలేయర్‌పై సుప్రీంకోర్టు కీలక స్పష్టత

- తల్లిదండ్రుల జీతం ఒక్కటే అర్హతకు ప్రాతిపదిక కాదు
- ఉద్యోగ హోదా, పోస్టు కేటగిరీ పరిశీలన తప్పనిసరి
- ఇప్పటికే పూర్తయిన నియామకాలు, పదోన్నతులకు రక్షణ
- సివిల్ సర్వీసెస్–2025 ఎంపికలకు కొత్త మార్గదర్శకాలు
- కొత్త విధానం రూపొందించుకునే స్వేచ్ఛ కేంద్రానికి

4



కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్నిప్రమాదం

- పంజాబ్‌లోని రాజ్‌పురా సమీపంలో ఘటన
- ప్యాంట్రీ కారులో మొదలైన మంటలు • ఐదు బోగీలకు వ్యాపించిన అగ్నికీలలు
- అప్రమత్తమై రైలు దిగిన ప్రయాణికులు • ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణకు రైల్వే ఆదేశం

4



సాగును లాభసాటిగా మార్చడమే లక్ష్యం

- రేపటినుంచి హకీంపేటలో మెగా రైతు మేలా
- లగచర్లలో ఎకో పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీకి సీఎం శంకుస్థాపన
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

2

అక్రమ ఐవీఎఫ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లు శాశ్వతంగా రద్దు వైద్యుల లైసెన్సులూ రద్దు చేస్తాం

- మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరిక
- అండాల అక్రమ సేకరణ ముఠాలతో సంబంధాలపై విచారణ
- అక్రమాలకు పాల్పడే కేంద్రాలపై కఠిన చర్యలు
- సరోగసి, ఏఆర్‌టీ చట్టాల అమలుకు నిపుణుల కమిటీ
- ఐవీఎఫ్ మందుల తయారీ నుంచి విక్రయాల వరకు నిఘా
- ప్రభుత్వ రంగంలో ఐవీఎఫ్ సేవల విస్తరణకు ఆదేశం



2

ఓటర్ల జాబితాలో పేర్లు కోల్పోయిన వారికి మరో అవకాశం

- ఏడు రాష్ట్రాల ఓటర్లకు ఈసీ వెసులుబాటు
- గైర్హాజరు, వలస, మరణించినవారి జాబితాలో ఉన్నవారికీ అవకాశం
- ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని వారికీ అవకాశం
- అర్హులైన ఓటర్లందరికీ తుది జాబితాలో చోటు కల్పించాలని ఆదేశం
- డూప్లికేట్ ఓట్లు చేరకుండా పకడ్బందీ పర్యవేక్షణకు సూచన



4



హైదరాబాద్‌లో అంతర్జాతీయ భారత్ సమ్మిట్

- ఈ నెల 12, 13, 14 తేదీల్లో హైటెక్స్‌లో సదస్సు
- వంద దేశాల నుంచి తరలిరానున్న ప్రతినిధులు
- 450 మంది అంతర్జాతీయ ప్రముఖులకు ఆహ్వానాలు
- కేంద్ర మంత్రులు, ఎంపీ శశి థరూర్ హాజరు
- దౌత్య, ఆర్థిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం

2

పంచాయతీల సొంత ఆదాయం వాటి ఖాతాల్లోనే

హైదరాబాద్, నవంబర్ 6:



గ్రామ పంచాయతీలు తమ సొంత వనరుల ద్వారా సమకూర్చుకునే ఆదాయం ఇకపై ట్రెజరీలో కాకుండా నేరుగా వాటి సొంత ఖాతాల్లోనే జమ అయ్యేలా చేసిన చట్ట సవరణ అమలుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ (నాలుగో సవరణ) చట్టం 2026ను గత నెల 9 నుంచి అమల్లోకి తీసుకొస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జీవో నం.43ను శుక్రవారం జారీ చేసింది. గతంలో గ్రామ పంచాయతీలు సమకూర్చుకున్న సొంత ఆదాయం ట్రెజరీ ద్వారా ఖర్చు చేయాల్సి రావడంతో గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులోకి రావడంలో జాప్యం జరిగేది. అత్యవసర పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రహదారులు, ఇతర స్థానిక అవసరాల కోసం గ్రామ పంచాయతీలు నిధుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. గ్రామాల అవసరాలకు అనుగుణంగా సొంత ఆదాయాన్ని వేగంగా వినియోగించుకునేలా ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. మంత్రి సీతక్క చొరవతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వావలంబన పెంచే దిశగా తీసుకున్న ఈ నిర్ణయం అమలుకు ఇప్పుడు ఉత్తర్వులు జారీ అయ్యాయి. గ్రామ పంచాయతీల సొంత ఆదాయం నేరుగా వాటి ఖాతాల్లోనే జమ కావడంతో స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను వేగంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడనుంది. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన మరింత వేగంగా జరిగే అవకాశం ఉంది. గ్రామాల అభివృద్ధికి గ్రామ పంచాయతీలే మరింత బాధ్యతతో నిర్ణయాలు తీసుకునేలా, స్థానిక సంస్థలకు ఆర్థిక స్వేచ్ఛను పెంచే దిశగా ఈ చట్ట సవరణ కీలక అడుగుగా ప్రభుత్వం పేర్కొంది. చట్ట సవరణ ఉత్తర్వులు వెలువడటం పట్ల పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హర్షం చేశారు. ఇది పల్లెల ఆర్థిక స్వావలంబనకు కీలక ముందడుగు అని వ్యాఖ్యానించారు.

అక్రమ ఐవీఎఫ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లు శాశ్వతంగా

రద్దు వైద్యుల లైసెన్సులూ రద్దు చేస్తాం

హైదరాబాద్, నవంబర్ 6:

సంతానలేమితో బాధపడుతున్న దంపతులను లక్ష్యంగా చేసుకుని అక్రమాలకు పాల్పడే ప్రైవేట్ ఐవీఎఫ్ కేంద్రాలపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. నిబంధనలు ఉల్లంఘించే కేంద్రాల రిజిస్ట్రేషన్లను శాశ్వతంగా రద్దు చేయడంతో పాటు, అక్రమాల్లో భాగస్వాములైన వైద్యుల లైసెన్సులను కూడా రద్దు చేయాలని నిర్ణయించింది. అండాల అక్రమ సేకరణ ముఠాలతో సంబంధాలున్న కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ అంశంపై కోఠిలోని టీజీఎంఎస్ఐడీసీ కార్యాలయంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు.

ఇటీవల వెలుగులోకి వచ్చిన అండాల అక్రమ సేకరణ వ్యవహారంపై అధికారులు మంత్రికి వివరించారు. ఈ అక్రమాలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న వ్యక్తులు, సంస్థలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రి ఆదేశించారు. దోషులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని, దర్యాప్తులో పోలీసులకు ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. వైద్యుల లైసెన్సుల రద్దు కోసం రాష్ట్ర, జాతీయ వైద్య మండళ్లతో సంప్రదింపులు జరపాలని స్పష్టం చేశారు.

చట్టాల అమలుకు నిపుణుల కమిటీ

రాష్ట్రంలో సరోగసి, అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) చట్టాలను పటిష్ఠంగా అమలు చేసేందుకు ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో ఈ చట్టాల అమలు తీరును అధ్యయనం చేయాలని సూచించారు. కేంద్ర చట్టాలకు అనుగుణంగా రాష్ట్రస్థాయిలో అదనపు నియంత్రణ చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఐవీఎఫ్ కేంద్రాలపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

మందుల విక్రయాలపైనా పర్యవేక్షణ

ఐవీఎఫ్ చికిత్సలో వినియోగించే మందుల తయారీ నుంచి విక్రయాల వరకు డ్రగ్ కంట్రోల్ అధికారులు పటిష్ఠ నిఘా ఉంచాలని మంత్రి సూచించారు. సంతానలేమితో చికిత్స పొందుతున్న దంపతులను మోసం చేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. ఐవీఎఫ్ సేవల్లో పారదర్శకత, చట్టబద్ధత ఉండేలా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. గతంలో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ అక్రమాలను అరికట్టిన తరహాలోనే తాజా అండాల అక్రమ సేకరణ వ్యవహారంపైనా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పేదలతో పాటు సామాన్యులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ రంగంలో ఐవీఎఫ్ సేవలను విస్తరించేందుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

సాగును లాభసాటిగా మార్చడమే లక్ష్యం

హైదరాబాద్, నవంబర్ 6 :



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, రైతుల ఆదాయాన్ని పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 7 నుంచి మూడు రోజులపాటు కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హకీంపేటలో మెగా రైతు మేలా నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమయ్యే ఈ మేలా సందర్భంగా ఆయన రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రగతిశీల రైతులతో ముఖాముఖి చర్చలు జరపడమే కాక పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమవుతారని వివరించారు. 8న ముఖ్యమంత్రి హకీంపేటలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమవుతారని, అనంతరం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారని, 9న పది జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు పాల్గొనే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రైతులనుద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం, వ్యవసాయంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను పరిచయం చేయడమే ఈ రైతు మేలా ప్రధాన ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకొస్తున్నామని తెలిపారు. 150 ప్రదర్శన స్టాళ్ల ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు, డ్రోన్లు, నూతన సాగు పద్ధతులు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని మంత్రి తెలిపారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చలు, ప్రగతిశీల రైతుల అనుభవాలు, విజయగాథలు ఇతర రైతులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం వేరుశనగ, పెసళ్లు, పొద్దుతిరుగుడు, మినుములు, శనగ వంటి విత్తనాలను సబ్సిడీపై అందచేస్తున్నట్లు తెలిపారు. ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు వ్యవసాయ రంగానికి సవాళ్లు విసురుతున్నాయని, వర్షపాతం, నీటి లభ్యతలో వచ్చే మార్పులను దృష్టిలో పెట్టుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేయాలని మంత్రి సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం, సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని, శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. లగచర్ల పారిశ్రామిక కారిడార్‌లో ఎకో పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయడం ఆయిల్‌పామ్ రైతుల అభివృద్ధికి, రాష్ట్రంలో ప్రాసెసింగ్ పరిశ్రమల విస్తరణకు దోహదపడుతుందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించే పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటైతే రైతులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు లభించడంతోపాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని వివరించారు. వ్యవసాయ రంగాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు తీసుకెళ్లి రైతులకు అధిక ఆదాయం అందించడమే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.. వ్యవసాయం బలోపేతమైతేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులందరూ మెగా రైతు మేలాలో పాల్గొని ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.



హైదరాబాద్‌లో అంతర్జాతీయ

భారత్ సమ్మిట్

హైదరాబాద్, నవంబర్ 6:

తెలంగాణ రాజధాని హైదరాబాద్ మరో అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నెల 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు హైటెక్స్‌లో ప్రతిష్ఠాత్మక భారత్ సమ్మిట్ జరగనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్వహణలో జరిగే ఈ సమావేశాలకు సుమారు 100 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇప్పటికే వివిధ రంగాలకు చెందిన 450 మంది అంతర్జాతీయ ప్రముఖులకు ఆహ్వానాలు పంపించారు.

ప్రముఖుల రాక

సదస్సులో పలువురు కేంద్ర మంత్రులతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్ పాల్గొననున్నారు. వివిధ దేశాలకు చెందిన దౌత్యవేత్తలు, ప్రతినిధులు కూడా సమావేశాలకు హాజరుకానున్నారు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేపడుతున్నారు.

సంబంధాల బలోపేతంపై చర్చలు

వివిధ దేశాల మధ్య దౌత్య, ఆర్థిక సంబంధాలను మరింత విస్తరించడం, పరస్పర సహకారాన్ని పెంపొందించడమే భారత్ సమ్మిట్ ప్రధాన ఉద్దేశం. మూడు రోజుల పాటు జరిగే సమావేశాల్లో ప్రపంచవ్యాప్త పరిణామాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, పరస్పర సహకార మార్గాలపై చర్చించనున్నారు. ఈ సదస్సుతో అంతర్జాతీయ వేదికపై హైదరాబాద్‌కు మరింత గుర్తింపు లభించనుంది.

హస్తంలో అసంతృప్తి సెగలు రోడ్డెక్కుతున్న

అంతర్గత విభేదాలు

మొదటిపేజీ తరువాయి



పరిస్థితిని స్పష్టం చేస్తోంది.

జిల్లాల స్థాయిలోనూ మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోంది. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మధ్య ఢిల్లీ హోటల్‌లో జరిగిన ఘర్షణ తీవ్ర చర్చనీయాంశమైంది. నామినేటెడ్ పదవులు, జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకాలు, స్థానిక రాజకీయ ఆధిపత్యం వంటి అంశాలపై ఇద్దరి మధ్య వివాదం తలెత్తినట్లు వార్తలు వచ్చాయి. రాష్ట్రంలో పరిష్కరించుకోవాల్సిన సమస్యలు ఢిల్లీ వరకు చేరడం పార్టీ ప్రతిష్ఠపై ప్రభావం చూపుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మరోవైపు నేతల మధ్య విభేదాలను నియంత్రించడంలో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వ్యవహారశైలిపైనా విమర్శలు వస్తున్నాయి. పార్టీ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడంలో నాయకత్వం వెనుకడుగు వేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. చిన్నస్థాయి నేతలకు నోటీసులు ఇచ్చే కమిటీ, మంత్రులు, ఎమ్మెల్యేల విషయంలో మాత్రం మౌనం పాటిస్తోందని కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమన్వయ కమిటీల పేరుతో సమస్యలను పరిష్కరించకుండా వాయిదా వేస్తున్నారనే విమర్శలూ వినిపిస్తున్నాయి.

రాష్ట్రంలో తలెత్తుతున్న వివాదాలను స్థానిక నాయకత్వం వద్ద పరిష్కరించుకోకుండా నేరుగా ఢిల్లీ పెద్దల దృష్టికి తీసుకెళ్తున్నారనే చర్చ కూడా పార్టీలో ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న కొందరు సీనియర్లు తమ వర్గం నేతల ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు సీఎం రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌కు సవాలుగా మారాయి. అంతర్గత విభేదాలను పరిష్కరించి నేతల మధ్య సమన్వయం పెంచకపోతే భవిష్యత్తులో పార్టీకి రాజకీయంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

బీసీ స్టడీ సర్కిళ్లలో స్టైపెండ్ పెంపు

హైదరాబాద్, నవంబర్ 6:

ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్రంలోని 12 బీసీ స్టడీ సర్కిళ్లలో స్టైపెండ్‌ను పెంచినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సివిల్స్ ఉచిత కోచింగ్ అభ్యర్థులకు నెలవారీ స్టైపెండ్‌ను రూ.5 వేల నుంచి రూ.7 వేలకు, వార్షిక బుక్ ఫండ్‌ను రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచినట్లు తెలిపారు. గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే, ఎస్ఎస్సీ కోచింగ్ అభ్యర్థులకు ఇచ్చే స్టైపెండ్‌ను రూ.1,000 నుంచి రూ.1,500కు పెంచినట్లు చెప్పారు.

గత రెండేళ్లలో కోచింగ్ తీసుకున్న అభ్యర్థులకు కూడా స్క్రీనింగ్ పరీక్ష ద్వారా మరోసారి ప్రవేశం కల్పించి, తాజా అభ్యర్థులతో సమానంగా స్టైపెండ్ అందిస్తామన్నారు. నిపుణుల కమిటీ సూచనల మేరకు కోచింగ్ సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని, స్టడీ సర్కిళ్లలో డిజిటల్ లైబ్రరీలు, స్టడీ రూమ్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

కరువులోనూ రాజకీయాలా?
కాంగ్రెస్ సర్కారుపై హరీశ్ రావు ఫైర్

మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. కొడంగల్ అభివృద్ధికి కోట్లాది రూపాయలతో శంకుస్థాపనలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాను పట్టించుకోవడం లేదని అన్నారు. రైతుల విషయంలో రేవంత్ రెడ్డికి సున్నా మార్కులు వేయొచ్చని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో సుమారు 16 వేల మంది రైతులకు ఇప్పటికీ రుణమాఫీ కాలేదని తెలిపారు. కేసీఆర్ హయాంలో 24 గంటల విద్యుత్ సరఫరా జరిగితే, ప్రస్తుత ప్రభుత్వంలో కనీసం 12 గంటలు కూడా కరెంట్ ఇవ్వడం లేదని ఆరోపించారు. విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగూరు ప్రాజెక్టులో తాగునీటి సమస్య నెలకొన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలకు తాగునీరు అందించలేని పరిస్థితుల్లో బీరు కంపెనీలకు మాత్రం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. 2015లో కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు సింగూరు జలాలను ఉమ్మడి మెదక్ జిల్లా తాగునీటి అవసరాలకే వినియోగించామని గుర్తుచేశారు. ప్రస్తుతం ఉమ్మడి మెదక్‌తో పాటు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు నీటిని తరలిస్తున్నా స్థానిక కాంగ్రెస్ నేతలు స్పందించడం లేదని అన్నారు. సంగారెడ్డిలోని మూడు బీరు కంపెనీలకు నిరంతరం నీటి ట్యాంకర్లు వెళ్తున్నాయని, మంజీరా నదిలో అక్రమంగా బోర్లు వేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని హరీశ్ రావు ప్రశ్నించారు.

నేటి నుంచి మూడు రోజులు సీఎం కొడంగల్ పర్యటన

మొదటిపేజీ తరువాయి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. రైతులు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశామవుతారు. శనివారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి రేవు మధ్యాహ్నం 2.30 గంటలకు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలోని యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ హబ్ ఆవరణలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శిస్తారు. మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి సమావేశంలో పాల్గొననున్నారు. సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల వరకు పారిశ్రామికవేత్తలతో సమావేశం. 5.30 నుంచి 6.30 గంటల వరకు హకీంపేటఎడ్యుకేషన్ హబ్ పనులను ప్రారంభిస్తారు. రోడ్డు మార్గంలో కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేయనున్నారు ఎల్లుండి (8న) ఉదయం 9.30 నుంచి 10.20 గంటల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి. 10.20 గంటలకు పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించనున్నారు. 10.30 కు ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.81 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారు. 10.45 కు హకీంపేటలో రూ.4 కోట్లతో నాట్కో సంస్థ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను, 11 గంటలకు రూ.2.35 కోట్లతో నిర్మించిన హకీంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 11.30 గంటలకు బొంరాస్‌పేటలో రూ.4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, 11.45 గంటలకు రూ.3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12.15 గంటలకు కొడంగల్‌లో రూ.3.80 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించనున్న సీఎం. 12.45 గంటలకు దుద్యాలలో రూ.3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను, 1.15 గంటలకు రూ.12 కోట్లతో నిర్మించిన సమీకృత మండల కార్యాలయ భవనాన్ని ప్రారంభించనున్నారు. 1.40 గంటలకు కోస్గి మండలం నాచారంలో రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2కు శంకుస్థాపన. 2 గంటలకు కోస్గిలో రూ.6 కోట్లతో నిర్మించిన సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2.45 గంటలకు దౌల్తాబాద్ మండలం బాలంపేటలో రూ.2.35 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తరు. 3.30 గంటలకు దౌల్తాబాద్‌లో రూ.4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభం. అనంతరం కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేయనున్న ముఖ్యమంత్రి 9న సాయంత్రం 5 గంటలకు హకీంపేటలో నిర్వహించే భారీ రైతు బహిరంగ సభలో పాల్గొంటారు.



ఆదాయ లక్ష్యాలు సాధించాలి

హైదరాబాద్, నవంబర్ 6 :

రాష్ట్ర ఆర్థిక వనరులను బలోపేతం చేయడం తోపాటు ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను నిర్ణీత గడువుల్లో సాధించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ భూములు, పారిశ్రామిక లేఅవుట్లు, ల్యాండ్ పూలింగ్, భూముల వేలం ద్వారా ఆదాయ సమీకరణకు ఉన్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఈ ప్రక్రియలో పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘ సమావేశం సచివాలయంలో శుక్రవారం జరిగింది. భట్టి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప సంఘం సభ్యులు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు స్పష్టమైన లక్ష్యాలు, శాఖల మధ్య సమన్వయం, సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం అత్యంత అవసరమని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతీ శాఖ వారాలవారీగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆదేశించారు. పారిశ్రామిక లేఅవుట్లు, పాత పారిశ్రామికవాడల్లో భూముల వినియోగం, క్రమబద్ధీకరణ ద్వారా ఆదాయ సమీకరణకు ఉన్న అవకాశాలను ఉప ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇప్పటికే సమకూరిన ఆదాయం, వివిధ దశల్లో ఉన్న ప్రతిపాదనల వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. పారిశ్రామిక భూములకు సంబంధించిన ప్రక్రియలను వేగవంతం చేసి అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా నిర్దేశిత ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. అజామాబాద్, బాలానగర్, హఫీజ్‌పేట వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో యూనిట్లవారీగా భూముల క్రమబద్ధీకరణ, అనుమతుల ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. బీకేటగిరీ, సూక్ష్మ పారిశ్రామిక యూనిట్లకు సంబంధించిన ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించాలని, పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించడంతోపాటు ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని కల్పించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. పారిశ్రామిక యూనిట్లకు సంబంధించిన దరఖాస్తులను నిర్ణీత గడువుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

దరఖాస్తుల పరిష్కారానికి వారాలవారీగా లక్ష్యాలను నిర్ణయించాలి

దరఖాస్తుల పరిష్కారానికి వారాలవారీగా లక్ష్యాలను నిర్ణయించి సంబంధిత అధికారులకు స్పష్టమైన బాధ్యతలను అప్పగించాలని సూచించారు. రోజువారీ పురోగతిని పర్యవేక్షించడం ద్వారా పారిశ్రామికవేత్తలకు వేగవంతమైన, సులభతరమైన సేవలు అందేలా చూడాలన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరిస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రభుత్వ ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ పరిసరాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, ముఖ్యంగా మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ల్యాండ్ పూలింగ్, భవిష్యత్ అవసరాలకు భూముల లభ్యత, భూ వనరుల సమీకరణపై విస్తృతంగా చర్చించారు. భవిష్యత్తులో ప్రభుత్వ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన భూములను ముందుగానే గుర్తించాలని భట్టి సూచించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియలో పాల్గొనే అన్ని వర్గాలకు స్పష్టతతోపాటు ప్రయోజనం కలిగేలా ప్రణాళికాబద్ధమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వానికి సమకూరే భూ వనరులను అభివృద్ధి ప్రాధాన్యతలకు అనుగుణంగా వినియోగించుకునే అవకాశాలను పరిశీలించాలని, అదనపు ఆదాయం సమకూర్చే మార్గాలను గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల వినియోగంలో ప్రజా ప్రయోజనాలు, రాష్ట్ర అభివృద్ధి అవసరాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. రోడ్లు, పార్కులు, పాఠశాలలు, హాస్పిటల్స్ వంటి అత్యవసర మౌలిక సదుపాయాల అభివృద్ధికి, వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూముల కేటాయింపునకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

భూముల అభివృద్ధి, వేలం ద్వారా ఆదాయ సమీకరణ

ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వ వాటాగా లభించే భూములను నిర్దిష్ట ప్రజావసరాలకు వినియోగించేందుకు స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. అసైన్డ్ భూములకు సంబంధించిన అంశాలను చట్టపరమైన నిబంధనలు, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్రంగా పరిశీలించి తగిన ప్రతిపాదనలను మంత్రివర్గ పరిశీలనకు సమర్పించాలన్నారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ పరిధిలోని భూముల అభివృద్ధి, వేలం ద్వారా ఆదాయ సమీకరణకు ఉన్న అవకాశాలను కూడా సమీక్షించారు. వేలానికి అనువైన లేఅవుట్లను గుర్తించాలని, ప్రధాన రహదారులకు మెరుగైన అనుసంధానం, అభివృద్ధికి అవకాశాలు ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భూముల వేలం ప్రక్రియను దశలవారీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూముల వివరాలు, లేఅవుట్ల ప్రస్తుత స్థితి, వేలానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లు, ముందస్తు ఏర్పాట్ల పురోగతి తదితర అంశాలతో కూడిన స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను వచ్చే వారంలోగా సిద్ధం చేయాలని ఆయా శాఖలను ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత పరిపాలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రభుత్వ భూములు, లేఅవుట్ల అభివృద్ధి, వేలం సంబంధిత కార్యకలాపాలను సమర్థంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక డిజిటల్ డ్యాష్‌బోర్డ్ రూపొందించాలని సూచించారు. భూముల వివరాలు, లేఅవుట్ల స్థితి, వేలానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లు, వివిధ కార్యక్రమాల పురోగతి వంటి సమగ్ర సమాచారాన్ని ఒకే డిజిటల్ వేదికపై అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తుల విలువను పెంచడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించడం, ఆదాయ సమీకరణకు కొత్త మార్గాలను గుర్తించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఊరూవాడా కాంతులు నింపాలి

- **'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'ని లబ్ధిదారులు జరుపుకోవాలి**
- **హైదరాబాద్ ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ స్థలాల్లోనూ ఉత్సవాలు**

హైదరాబాద్, నవంబర్ 6 :



సొంత ఇంటి కలను నిజం చేస్తూ అనేక జీవితాల్లో కొత్త కాంతులను తెస్తున్న ఇందిరమ్మ ఇండ్లు వద్ద దీపావళి పండుగ సంబురాలను పెద్ద ఎత్తున జరపనున్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పేరుతో చేపట్టిన ఈ ఉత్సవాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరినీ భాగస్వామ్యులను చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పూర్తి అయిన రెండు లక్షల ఇందిరమ్మ ఇండ్ల వద్ద దీపాలు వెలిగిస్తూ పండుగను మరింత శోభాయమానం చేస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతం తెలిపారు. వినూత్నమైన ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరూ పాల్గొనాలని కోరారు. తమకు సొంత ఇల్లు ఏర్పడిందన్న సంతోషంతో జరుపుకుంటున్న ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సహా ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా పాల్గొననున్నారని వివరించారు. మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి ముందు, దీపాలను వెలిగించి ఆ కుటుంబాల సమక్షంలోనే పండుగను జరుపుకుంటామన్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో ఇప్పటికే పూర్తి అయిన ఇండ్ల ముంగిట్లలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి, గ్రామ కార్యదర్శులకు సూచనలిచ్చామన్నారు. లబ్ధిదారులందరూ తమ ఇండ్లు కనిపించేలా కుటుంబంతో జరుపుకుంటున్న పండుగ ఫొటోలను ఇందిరమ్మ ఇండ్లు మొబైల్ యాప్ ద్వారా తీసి వాటిని తమ సోషల్ మీడియా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం) వంటి వాటిలో అప్‌లోడ్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ క్యూర్ పరిధిలో కూడా..

ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు హైదరాబాద్ మహానగర పరిధిలోని అత్యంత ఖరీదైన భూమ్మాల్లో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో చేపట్టిన ఇండ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి కాగా పలుచోట్ల నిర్మాణ పనులు కూడా జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్న ప్రాజెక్టు సైట్‌లలో కూడా దీపావళి సంబురాలను నిర్వహించనున్నామని గౌతం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు సైట్‌ల వద్ద దీపావళి పండుగ జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కొద్ది కాలంలోనే తమ ఇరుగుపొరుగు కానున్న కుటుంబాలతో కలిసి నివసించబోయే సొంత ఇంటి ప్రాంగణంలో పండుగ సంబురాలను నిర్వహిస్తున్నామన్నారు. పండుగ నాడు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు జరిగే ఈ ఉత్సవాల్లో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లబ్ధిదారులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

- **జిల్లా కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు**

హైదరాబాద్, నవంబర్ 6:

జిల్లా కలెక్టర్లు మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వ ప్రతిష్టను మరింత పెంపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పిలుపునిచ్చారు. విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణం, భూసేకరణ తదితర శాఖలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టర్లు జిల్లాల్లోని విద్యాసంస్థలు, ఆసుపత్రులు, గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో కలెక్టర్లు అద్భుతంగా పనిచేస్తున్నారని అభినందించారు. ఇటీవల తుఫాను ప్రభావంతో చోటుచేసుకున్న ప్రమాద సమయంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ సకాలంలో స్పందించి ఎస్‌డీఆర్ఎఫ్ బృందాన్ని రక్షించిన తీరును ప్రత్యేకంగా అభినందించారు.

తాగునీటి సమస్య తలెత్తకూడదు

ఎల్‌నినో నేపథ్యంలో ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సివిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని 565 మండలాల్లో ఆవాసాల వారీగా నీటి ఎద్దడి పరిస్థితులను అంచనా వేసి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు పూర్తిగా తగ్గిన నేపథ్యంలో సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.120 కోట్లు కేటాయించిందని తెలిపారు. ప్రతి జిల్లాలో కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ వారానికోసారి లేదా పక్షం రోజులకు ఒకసారి సమావేశమై జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినట్లు గుర్తు చేశారు. గత సంవత్సరాలతో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా వీబీజీ రామ్ జీ పథకం కింద ప్రస్తుతం రోజుకు రికార్డు స్థాయిలో 5.38 లక్షల పనిదినాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. 2027 మార్చి నెలాఖరుకు 11 కోట్ల పనిదినాలు కల్పించాలనే లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను చేపట్టాలని నిర్ణయించినట్లు పేర్కొంటూ, అన్ని పనులను వచ్చే జూన్ మాసాంతంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పశుగ్రాసం లభ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పశుగ్రాసం పెంపకానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జలసిరి పథకం కింద ఫామ్ పాండ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు.

పింఛను దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలి

రాష్ట్రంలో చేయూత పథకం కింద వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులకు సంబంధించి మొత్తం 5.9 లక్షల దరఖాస్తులు అందాయని, వీటిలో 38 వేల దరఖాస్తులు మినహా మిగిలిన అన్నింటి పరిశీలన పూర్తయిందని ప్రధాన కార్యదర్శి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలనను ఈనెల రెండో వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వం రెండు విడతలుగా మంజూరు చేసిన 3.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హైదరాబాద్ పరిధిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఒక బస్తా సిమెంట్ ధరను రూ.230గా నిర్ణయించినందున, లబ్ధిదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకునేలా చూడాలని సూచించారు. అదేవిధంగా, గనుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మన ఇసుక వాహనం' ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుకను అందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పథకాలు, ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, రవాణా శాఖ కార్యదర్శి ఇలంబర్తి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ దివ్య, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, వివిధ శాఖల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఈహెచ్ఎస్ అమలులో ఇబ్బందులు లేకుండా చూడాలి

న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీం పథకం అమలులో ఉద్యోగులు, పెన్షనర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంజయ్ జాజు అధికారులను సిఎస్ ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఎన్ఈహెచ్ఎస్ బోర్డు సమావేశంలో ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి పథకం అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు లేవనెత్తిన సమస్యలు, ముఖ్యంగా ఆసుపత్రుల్లో అడ్మిషన్లు, వైద్య చికిత్సలు, బిల్లుల చెల్లింపులు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం యశోద, అపోలో, కిమ్స్ తదితర కార్పొరేట్ ఆసుపత్రుల ప్రతినిధులతో ఆన్‌లైన్ ద్వారా మాట్లాడిన ప్రధాన కార్యదర్శి, ఉద్యోగ సంఘాల నాయకులు చేసిన ఫిర్యాదులపై ఆసుపత్రుల ప్రతినిధులను వివరణ కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్ఈహెచ్ఎస్ పరిధిలోని రోగులకు ఆసుపత్రుల్లో అడ్మిషన్లు నిరాకరించకూడదని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న పాత బిల్లులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, చికిత్సకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. వైద్య చికిత్సల ధరల్లో పారదర్శకత, ఏకరూపత ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధరలను క్రమబద్ధీకరించడంతోపాటు జవాబుదారీతనాన్ని పెంపొందించాలని ఆదేశించారు. చికిత్సల ఛార్జీల విషయంలో సీజీహెచ్ఎస్ నిర్దేశించిన ధరలను ప్రాతిపదికగా తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బి.ఎం.డి.ఎక్కా, నవీన్ మిట్టల్, ముఖ్య కార్యదర్శులు క్రిస్టినా చోంగ్తు, యోగితా రాణా, శిఖా గోయల్, సర్ఫరాజ్ అహ్మద్, గౌరవ్ ఉప్పల్, శృతి ఓజా, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ, ఇతర ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పోలీసుల ఆరోగ్య భద్రతకు 'ఫిట్ కాప్'

- **సిబ్బంది ఆరోగ్య పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ**
- **సమస్యల ఆధారంగా వైద్య సూచనలు**
- **90 వేలకు పైగా సిబ్బందికి ప్రయోజనం: డీజీపీ**

హైదరాబాద్, నవంబరు 6 :



నిరంతర విధులు, పని ఒత్తిడి కారణంగా పోలీసులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని, వీరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించగలరని డీజీపీ సి.వి.ఆనంద్ పేర్కొన్నారు. పోలీసుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా 'ఫిట్ కాప్' రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుకు హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, ఇతర సంస్థల సహకారంతో రూపొందించినట్లు తన కార్యాలయంలో ఫౌండేషన్ సభ్యులు, ఇతర పోలీసు అధికారులతో శుక్రవారం జరిపిన సమావేశంలో ఆయన తెలిపారు. పోలీస్ హెల్త్ మేనేజ్‌మెంట్ ప్రొఫైల్ సిస్టమ్‌గా రూపొందించిన ఈ విధానాన్ని ప్రత్యేక యాప్ ఆధారంగా రూపొందించారు. ఈ యాప్‌లో ఎనిమిది ప్రధాన ఆరోగ్య అంశాలకు సంబంధించిన ప్రశ్నలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేసే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 90 వేల మందికిపైగా పోలీసు సిబ్బంది తమ సెల్‌ఫోన్ నంబరు ఆధారంగా వివరాలు నమోదు చేసుకోవచ్చు. మధుమేహం, రక్తపోటు, బాడీ మాస్ ఇండెక్స్, ఇతర ఆరోగ్య సమస్యలు, జీవనశైలి అలవాట్లు, శారీరక శ్రమ, ధూమపానం, మద్యపానం వంటి అంశాలపై సమాచారం సేకరిస్తారు. ఈ వివరాల ఆధారంగా సిబ్బందిని తక్కువ, మధ్యస్థ, అధిక ఆరోగ్య ముప్పు విభాగాలుగా గుర్తిస్తారు. ఆరోగ్య ప్రమాద స్థాయినిబట్టి కాల్ సెంటర్ ద్వారా సంబంధిత సిబ్బందిని ఫోన్ ద్వారా అప్రమత్తం చేస్తామని హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఫౌండర్ సల్మాన్ వివరించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు, దవాఖానాల ద్వారా చికిత్స, ఆరోగ్య సలహాలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకుంటారు. కిడ్నీ సంబంధిత సమస్యలు, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల ముప్పును ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకునేలా ఈ విధానం ఉపయోగపడుతుందని డీజీపీ వివరించారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

పోలీసు సిబ్బందిలో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతోపాటు వ్యాధులు ప్రమాదకరంగా మారకముందే నివారణ చర్యలు చేపట్టడం ఫిట్ కాప్ ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి పోలీసు ఉద్యోగి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఫిట్ కాప్ కీలకంగా నిలుస్తుందని డీజీపీ ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ సజ్జనార్, ఏడీజీ అకున్ సబర్వాల్, ఐజీపీ, పీ అండ్ ఎల్ గజరావు భూపాల్, భద్రత అండ్ ఆరోగ్య భద్రత సెక్రటరీ ఉదయ్ కుమార్ రెడ్డి (రిటైర్డ్), టి స్పార్క్ ఎస్పీ రూపేష్, ఎస్పీ అవినాష్, ఇతర అధికారులు, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బతికుండగానే స్మశానవాటికకు చేరిన కుటుంబం

- **అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో మర్రిపల్లి రాకేష్**
- **కిరాయి ఇంట్లోకి అనుమతించని యజమాని**
- **దిక్కుతోచక వైకుంఠధామంలోనే ఆశ్రయం**
- **వైద్యం, నివాసం కల్పించాలని కుటుంబం వేడుకోలు**
- **ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదుకోవాలని విజ్ఞప్తి**

వేములవాడ, నవంబర్ 6:

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి సొంతింటి గడపలోనూ చోటు దక్కని దయనీయ పరిస్థితి రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది. కిరాయి ఇంటి యజమాని అనుమతించకపోవడంతో బాధితుడి కుటుంబం చివరకు వేములవాడలోని వైకుంఠధామాన్ని ఆశ్రయించింది. మర్రిపల్లి రాకేష్ అనే వ్యక్తి కొంతకాలంగా జాండీస్, శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు పలు ఆస్పత్రులకు తీసుకెళ్లినా ఆరోగ్యం కుదుటపడ లేదు. ప్రస్తుతం అతడి పరిస్థితి మరింత విషమించింది.

ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబానికి కిరాయి ఇంటి యజమాని నుంచి మరో సమస్య ఎదురైంది. అనారోగ్యంతో ఉన్న రాకేష్‌ను ఇంట్లోకి తీసుకురావడానికి యజమాని అంగీకరించలేదు. దీంతో ఎక్కడా ఆశ్రయం లభించని కుటుంబ సభ్యులు అతడిని వైకుంఠధామానికి తీసుకెళ్లి అక్కడే ఉంటున్నారు. బతికుండగానే స్మశానవాటికలో తలదాచుకోవాల్సిన దుస్థితి వచ్చిందంటూ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

తమ పరిస్థితిపై స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేస్తోంది. రాకేష్‌కు తక్షణమే మెరుగైన వైద్యం అందించడంతోపాటు కుటుంబానికి నివాస సదుపాయం, ఆర్థిక సహాయం కల్పించాలని కోరుతోంది. అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి కనీస ఆశ్రయం కూడా లభించని ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.



ఓటర్ల జాబితాలో పేర్లు కోల్పోయిన వారికి మరో అవకాశం

- ఏడు రాష్ట్రాల ఓటర్లకు ఈసీ వెసులుబాటు
- గైర్హాజరు, వలస, మరణించినవారి జాబితాలో ఉన్నవారికీ అవకాశం
- ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని వారికీ అవకాశం
- అర్హులైన ఓటర్లందరికీ తుది జాబితాలో చోటు కల్పించాలని ఆదేశం
- డూప్లికేట్ ఓట్లు చేరకుండా పకడ్బందీ పర్యవేక్షణకు సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 6:

ఓటర్ల జాబితా నుంచి కోట్లాది మంది పేర్లు తొలగించారనే విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు కోల్పోయిన వారికి మరో అవకాశం కల్పించింది. గైర్హాజరు, ఇల్లు మారడం, మరణం, డూప్లికేట్ ఓటర్లు గా గుర్తించడం వంటి కారణాలతో పేర్లు తొలగినవారితో పాటు ఎన్యూమరేషన్ ఫారాలు అందుకున్నప్పటికీ తిరిగి సమర్పించని వారు కూడా తుది జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ వెసులుబాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తో పాటు దిల్లీ, మహారాష్ట్ర, హరియాణా, ఝార్ఖండ్, నాగాలాండ్ రాష్ట్రాల ఓటర్లకు వర్తించనుంది. గతంలో ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసినప్పటికీ గడువులోగా తిరిగి అందకపోవడంతో పలువురి పేర్లు ముసాయిదా జాబితాలో చోటు కోల్పోయా యి. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు కూడా తుది జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకా శాన్ని కోల్పోకూడదని ఈసీ స్పష్టం చేసింది. అదే సమయంలో అనర్హులు, డూప్లికేట్ ఓట్లు చేరకుండా పటిష్ఠమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికా రులను ఆదేశించింది.

భార్యతో సహా ఏడుగురిని హతమార్చిన క్యాబ్ డ్రైవర్

బెంగళూరు, నవంబర్ 6:

భార్యతో కుటుంబ కలహాలు ఏడుగురి ప్రాణా లను బలిగొన్నాయి. భార్య తరచూ పుట్టింటి కి వెళ్తోందనే కోపంతో ఓ క్యాబ్ డ్రైవర్ తన భార్యతో పాటు ఆమె కుటుంబానికి చెందిన మరో ఆరుగురిని హత్య చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. రెండ్రోజుల వ్యవధిలో జరిగిన ఈ ఘటనలో ఏడేళ్ల బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఇందూశేఖర్ అనే నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. ఇందూశేఖర్, సునీత దంపతులకు 20 ఏళ్ల క్రితం వివాహమైంది. భార్య తరచూ పుట్టింటికి వెళ్లడం, ఆమె తల్లి, సోదరులు అందుకు మద్దతు ఇవ్వడంపై నిందితుడు ఆగ్రహం పెంచుకున్నాడు. ఈ విషయమై పలుమార్లు గొడవలు జరగ్గా, కుటుంబ పెద్దలు సర్దిచెప్పినా సమస్య పరిష్కారం కాలేదు. అత్తింటి వారే తమ మధ్య విభేదా లకు కారణమని భావించిన ఇందూశేఖర్ వారందరినీ అంతమొందించాలని నిర్ణయిం చుకున్నట్లు పోలీసులు తెలిపారు. పథకం ప్రకారం తొలుత భార్య సునీత తలపై రోక లిబండతో కొట్టి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని గుడ్డలో చుట్టి నంది హిల్స్ సమీపంలో పడేశాడు. ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి, పర్యటనకు వెళ్లిందని పొరుగువారిని నమ్మించాడు. మరుసటి రోజు తన బావమరు దులు శివకుమార్, శంకర్‌లను పార్టీ పేరుతో ఇంటికి పిలిచాడు. వారు వచ్చిన తర్వాత వారిపై దాడి చేసి హత్య చేశాడు. అనంతరం వారి భార్యలు దివ్య, నళిని, అత్త రూపవతితో పాటు ఏడేళ్ల పునీత్‌ను కూడా హతమార్చిన ట్లు విచారణలో వెల్లడైంది. హత్యల ఆనవాళ్లు కనిపించకుండా ఇంటిని రసాయనాలతో శుభ్రం చేసి రక్తపు మరకలను తొలగించా డు. మృతదేహాల తరలింపునకు కారును ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంలో నిందితుడి టీనేజ్ కుమార్తె పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలోనూ దర్యా ప్తు చేస్తున్నారు. మృతదేహాల తరలింపులో ఆమెకు ప్రమేయం ఉందా అనే విషయాన్ని పరిశీలిస్తున్నారు. నళిని తల్లి శ్రీరాంపుర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ హత్యల విషయం వెలుగులోకి వచ్చింది. విచారణలో ఇందూశేఖర్ నేరాన్ని అంగీక రించినట్లు పోలీసులు వెల్లడించారు. నంది హిల్స్ పరిసరాల్లో గాలింపు చేపట్టి బాలుడు పునీత్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకు న్నారు. మిగిలిన ఆరు మృతదేహాల కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ హత్యల్లో మరె వరికైనా ప్రమేయం ఉందా అనే అంశంపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ అవినీతి దాహానికి బలైన కాళేశ్వరం

- 'పల్లె పల్లెకు సీతక్క'లో భాగంగా ములుగు నియోజకవర్గంలో పర్యటన

ములుగు, నవంబర్ 6 :

బీఆర్ఎస్ అవినీతి దాహానికి కాళేశ్వరం ప్రాజెక్టు బలి అయిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆరోపించారు. పల్లె పల్లెకు సీతక్క కార్యక్రమంలో భాగంగా ములుగు నియోజ కవర్గంలోని పలు గ్రామాల్లో ఆమె శుక్రవా రం పర్యటించారు. తొలుత రామప్ప దేవా లయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామా లకు చేరుకున్న మంత్రికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పలు గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించిన మంత్రి ప్రజలతో మమేకమయ్యారు. గ్రామా ల్లో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను వివరించారు. ప్రజల సమస్యల ను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో జరిగిన అవకతవకలు, అవినీతి కారణం గానే నిర్మాణం పూర్తయిన కొద్ది కాలానికే బ్యారేజీ దెబ్బతిన్నదని విమర్శించారు. రూ .లక్షల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు పరిస్థితి నేడు ఎలా ఉందో ప్రజలకు తెలుసన్నారు. కాళేశ్వరంబీళి రాజకీయాలు చేయడం మాని వాస్తవాలను బీఆర్ఎస్ నాయకులు ప్ర జలకు వివరించాలని సూచించారు. కాళేశ్వ రం వద్ద నీటిని నిల్వ చేస్తే ప్రమాదం ఉందని కేంద్ర డ్యామ్ సేఫ్టీ అధికారులు సూచించా రని మంత్రి తెలిపారు. కన్నాయిగూడెం, ఏటూరునాగారం, వాజేడు, వెంకటాపురం ప్రాంతాలతోపాటు పినపాక, భద్రాద్రి ప్రాం తాలకు వరద ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్న అధికారుల హెచ్చరికల నేపథ్యం లోనే నీటి నిల్వ విషయంలో జాగ్రత్తలు తీ సుకుంటున్నామని వివరించారు. గోదావరి జలాలు వృథా కాకుండా వివిధ మార్గాల ద్వారా అవసరమైన ప్రాంతాలకు తరలి స్తున్నామని సీతక్క తెలిపారు. దేవాదుల, తుపాకులగూడెం ప్రాజెక్టుల ద్వారా నీటిని వినియోగించుకునే చర్యలు చేపడుతున్నా మని, నీటి ప్రవాహం అధికంగా ఉన్నప్పుడు సీతారామ ప్రాజెక్టులో నీటిని నింపుతూ అవసరమైన విధంగా వినియోగిస్తున్నామ ని చెప్పారు. రామప్ప చెరువును నింపడంతో పాటు, అక్కడినుంచి పరిసర మండలాలకు నీటిని అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో తాగు, సాగునీటి అవస రాలు ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాల న్నదే ప్రభుత్వ విధానమన్నారు. గోదావరిలో లభ్యమయ్యే ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి రైతులకు, ప్రజలకు ఉపయోగపడేలా ప్రభు త్వం చర్యలు తీసుకుంటోందని వివరించా రు. నీటి నిర్వహణకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. దేశంలోని అనేక ప్రాంతాలతోపాటు రాష్ట్రంలోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఇది ప్రకృతిలో వచ్చిన మార్పుల ఫలితమని, ఈ క్లిష్ట పరిస్థితుల్లో రైతులు, పేదలకు అండగా నిలవాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు.


ఓబీసీ క్రీమీలేయర్‌పై సుప్రీంకోర్టు కీలక స్పష్టత

- తల్లిదండ్రుల జీతం ఒక్కటే అర్హతకు ప్రాతిపదిక కాదు
- ఉద్యోగ హోదా, పోస్టు కేటగిరీ పరిశీలన తప్పనిసరి
- ఇప్పటికే పూర్తయిన నియామకాలు, పదోన్నతులకు రక్షణ
- సివిల్ సర్వీసెస్–2025 ఎంపికలకు కొత్త మార్గదర్శకాలు
- కొత్త విధానం రూపొందించుకునే స్వేచ్ఛ కేంద్రానికి

న్యూఢిల్లీ, నవంబర్ 6:

ఓబీసీ క్రీమీలేయర్ అర్హత నిర్ణయంపై సుప్రీంకో ర్టు కీలక స్పష్టత ఇచ్చింది. తల్లిదండ్రుల జీతాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని అభ్యర్థులను క్రీమీలేయర్ పరిధిలోకి తీసుకురావడం సరికా దని స్పష్టం చేసింది. వారి ఉద్యోగ హోదా, పోస్టు కేటగిరీని కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. అయితే ఇప్పటికే పూర్తయిన నియా మకాలు, పదోన్నతులు, సీనియారిటీపై ఈ తీర్పు ప్రభావం ఉండదని తెలిపింది.

1993 ఆగస్టు 8న కేంద్రం జారీ చేసిన మార్గద ర్శకాల ప్రకారమే అర్హతను నిర్ణయించాలని కోర్టు పేర్కొంది. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, విశ్వవిద్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే వారి పిల్లలకు కూడా సమాన హోదా ఆధారంగా నిబంధనలు వర్తింపజేయాలని సూచించింది. మార్చి 11, 2026న ఇచ్చిన తీర్పుపై కేంద్రం దాఖలు చేసిన వివరణ పిటిషన్‌ను పరిశీలిం చిన ధర్మాసనం.. ఇప్పటికే పూర్తయిన ఉద్యోగ నియామకాలు, ఎంపికలు, పదోన్నతులు, సీని యారిటీని తిరిగి సమీక్షించేందుకు ఈ తీర్పును ఆధారంగా చేసుకోరాదని స్పష్టం చేసింది. అయితే పెండింగ్‌లో ఉన్న కేసులను సంబంధిత



న్యాయస్థానాలు వాటి మెరిట్స్ ఆధారంగా నిర్ణ యించవచ్చని తెలిపింది.

సివిల్ సర్వీసెస్ పరీక్ష-2025 ద్వారా ఎంపికైన 958 మంది అభ్యర్థులకు మాత్రం తాజా మార్గ దర్శకాలు వర్తిస్తాయని పేర్కొంది. వీరికి ఇంకా సర్వీసుల కేటాయింపు పూర్తికానందున కొత్త నిబంధనల ప్రకారమే క్రీమీలేయర్ అర్హతను నిర్ణయించాలని ఆదేశించింది. భవిష్యత్తులో చేపట్టే నియామకాలు, ఎంపికలు, రోస్టర్ కేటా యింపుల్లోనూ ఈ మార్గదర్శకాలను అమలు చేయాలని స్పష్టం చేసింది. క్రీమీలేయర్ విధానంపై కొత్త పాలసీ రూపొందించుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందని ధర్మా సనం పేర్కొంది.

కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్నిప్రమాదం

- పంజాబ్‌లోని రాజ్‌పురా సమీపంలో ఘటన
- ప్యాంట్రీ కారులో మొదలైన మంటలు • ఐదు బోగీలకు వ్యాపించిన అగ్నికీలలు
- అప్రమత్తమై రైలు దిగిన ప్రయాణికులు
- ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణకు రైల్వే ఆదేశం

చండీగఢ్, నవంబర్ 6:

పంజాబ్‌లో కర్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలులో శుక్ర వారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పంజాబ్ నుంచి బిహార్ వెళ్తున్న రైలులోని ప్యాంట్రీ కారులో తొలుత మంటలు చెలరేగి పక్కనే ఉన్న ఇతర బోగీలకు వ్యాపించాయి. పటియాలా జిల్లా రాజ్‌పురా సమీపంలోని సరాయ్ వంజారా గ్రామం వద్ద ఈ ఘటన జరిగింది. సుమారు ఐదు బోగీలు మంటలకు దెబ్బతిన్నట్లు సమాచారం.

రైలులో ఒక్కసారిగా పొగలు కమ్ముకోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఫైర్ అలారం మోగడంతో అప్రమత్తమైన ప్రయా ణికులు రైలును నిలిపివేయగానే కిందకు దిగారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని పటియాలా డిప్యూటీ కమిషనర్ హిమాంశు అగ ర్వాల్ వెల్లడించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. రైల్వే అధికారులు ఘటనపై స్పందిస్తూ అగ్నిప్ర మాదానికి కారణాలను గుర్తించేందుకు ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. ప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టాన్ని కూడా అంచనా వేస్తున్నా రు. పండుగల సమయంలో రైళ్లలో రద్దీ పెరిగిన నేపథ్యంలో ఈ ఘటన ప్రయాణికుల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది.



ప్రభుత్వ పథకాల లబ్ధికి ఓటర్ ఐడీ : రాహుల్ అభ్యంతరం

- ఆధార్‌కు బదులుగా ఓటర్ కార్డుతో సంక్షేమ పథకాల అమలుపై విమర్శ
- ఓటు హక్కును సంక్షేమ ప్రయోజనాలతో ముడిపెట్టడంపై ఆందోళన
- ఎస్ఐఆర్ పేరుతో లక్షలాది ఓటర్ల పేర్ల తొలగింపుపై ఆరోపణ
- రేషన్, పెన్షన్, ఉపాధి హామీ పథకాలకూ వర్తింపజేస్తారా అని ప్రశ్న
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 6:

ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆధార్ కార్డుకు బదులుగా ఓటర్ ఐడీతో అను సంధానించాలన్న ప్రతిపాదనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధానం పౌరుల ఓటు హక్కుతో పాటు ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే ప్రమాదం ఉందని ఆరోపించారు. బీజేపీకి అను కూలంగా ఓటర్ల జాబితాలను రూపొందిస్తున్నా రని, ఇప్పుడు అదే జాబితా ఆధారంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలా వద్దా అనేది నిర్ణయించనున్నారని విమర్శించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమేనని, పేదల పెన్ష న్‌ను ఓటర్ కార్డుకు బానిసగా మార్చలేరని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

కేంద్రమంత్రి లలన్‌సింగ్ ఆధార్ కార్డుల జారీపై చేసిన వ్యాఖ్యల వీడియోను రాహుల్ పంచుకు న్నారు. గల్లీకో సంస్థ ఐదు నిమిషాల్లో ఆధార్ కార్డులు తయారు చేసి ఇస్తోందని, అందుకే బయోమెట్రిక్, ఓటర్ ఐడీ ఆధారంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని లలన్‌సింగ్ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్ఐఆర్ ప్రక్రి యలో లక్షలాది మంది పేర్లు ఓటర్ల జాబితాల నుంచి తొలగిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. భవిష్యత్తులో రేషన్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఇళ్లు, స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్లకు కూడా ఈ విధా నాన్ని వర్తింపజేస్తారా అని ప్రశ్నించారు. ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలను అడ్డుకుంటా మని స్పష్టం చేశారు.

కాలుష్య నివారణకు సంస్కరణలు అవసరం

దేశంలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం తీవ్రరూపం దాల్చు తోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కాలుష్య నియంత్రణకు ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమంలో తక్షణ సం స్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాల్లో కాలుష్యం ప్రజారోగ్య సంక్షోభంగా మారుతోందని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ (సీఆర్ఈఏ) విశ్లేషణను ప్ర స్తావించారు.

ధరల పెరుగుదలతో సామాన్యుల ఇబ్బందులు

మరోవైపు, దేశంలో ద్రవ్యోల్బణం, అప్పుల భారం సామాన్య ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తు న్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. కూరగాయ లు, పండ్లు, పప్పులు, వంట నూనె, పాలు, పిండి వంటి నిత్యావసరాల ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నాయని జైరాం రమేశ్ పేర్కొన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ధరల పెరుగుదలపై ప్రజలు తమ నిరసనను తెలి యజేయాలని పిలుపునిచ్చారు.



మైనారిటీల అభ్యున్నతికి పెద్దపీట

- విద్య, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం
- ఓల్డ్ సిటీ అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు
- మైనారిటీ విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలు మరింత విస్తృతం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, నవంబర్ 6 :

మైనారిటీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, వారి సామాజిక, ఆర్థిక, విద్యా భివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి వి క్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాల కల్పన తోపాటు వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంద న్నారు. గత అసెంబ్లీ సమావేశంలో మైనారిటీల అభ్యున్నతి గురించి సమీక్ష నిర్వహిస్తామని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలో భాగంగా మైనారిటీ సంక్షేమ శాఖపై ప్రజాభవన్‌లో విక్రమార్క శు క్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్‌తో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మైనారిటీల విద్యాభివృ ద్ధి, సంక్షేమ పథకాల అమలు, విద్యాసంస్థల నిర్మాణాలు, స్టడీ సర్కిళ్ల ఏర్పాటు, ఓల్డ్ సిటీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మైనారిటీలకు విద్యావకాశాలను మరింత విస్తృతం చేసేందుకు నిధుల విడుద లలో ఎలాంటి జాప్యం, ఆంక్షలు ఉండబోవని భరోసా ఇచ్చారు. హజ్‌హౌస్ పక్కన అసంపూ ర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కార్యాచరణను రూపొందించాలని ఆదేశించా రు. వివిధ రహదారుల విస్తరణ పనుల కోసం వినియోగించిన వక్ఫ్ భూములకు సంబంధించి జీహెచ్ఎంసీ నుంచి వక్ఫ్ బోర్డుకు రావాల్సిన నిధుల్లో రూ.25 కోట్లను ఈ భవన నిర్మాణానికి కేటాయించాలని ఆదేశించారు. నిర్మాణాన్ని త్వ రితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నా రు. ఈ భవనంలో స్టడీ సర్కిల్‌తోపాటు మైనారిటీ సంక్షేమ శాఖకు చెందిన వివిధ కార్యాలయాల ను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యాసంస్థల భవన నిర్మాణాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండదని స్పష్టం చేశారు. మైనారిటీల విద్యాభి వృద్ధికి దోహదపడే పాఠశాలలు, స్టడీ సర్కిళ్లు, ఇతర విద్యాసంస్థలకు అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. మొఘల్‌పురా, బండ్లగూడ ప్రాం తాల్లో ఏర్పాటు చేయాల్సిన రెండు స్టడీ సర్కిళ్లకు సంబంధించి ఉన్న అడ్డంకులను తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. వీటి నిర్వహణకు అవసరమైన భవనాలను అందిం చేందుకు అక్బరుద్దీన్ ఒవైసీ సంసిద్ధత వ్యక్తం చేయగా ఇందుకు సంబంధించిన ప్రతిపాదన లను అధికారికంగా సమర్పించాలని కోరారు. మైనారిటీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్య అభ్యాసానికి మరిన్ని అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం పరిధిని విస్తరిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద అర్హులైన విద్యార్థులు వెళ్లగలిగే విదేశాల జాబితాలో ఈజిప్ట్, సౌదీ అరేబియాల ను చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. మైనారిటీల సంక్షే మానికి సంబంధించిన షాదీ ముబారక్ పథకం, ఇస్లామిక్ కల్చరల్ సెంటర్‌కు ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపు, రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ల విడుదల తదితర



అంశాలపై కూడా చర్చించారు. క్రైస్తవ మైనారి టీలకు సంబంధించిన సమస్యలను సైతం పరి శీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల ప్రయోజనా లు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులకు సూచించారు. మైనారిటీల విద్య, సామాజిక, ఆర్థిక అభివృద్ధితోపాటు ఓల్డ్ సిటీలో మౌలిక వసతుల మెరుగుదల, అభివృద్ధి కార్య క్రమాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమావేశంలో శాసనసభలో ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, మైనారిటీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, కార్యదర్శి బి.షఫీఉల్లా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌తోపాటు పలువురు ఉన్నతాధికారు లు పాల్గొన్నారు.

జూడో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

- **కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్**
- **కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌లో సబ్ జూనియర్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలు**

శేనార్తి మీడియా, కరీంనగర్:



క్రీడాకారులు గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదుగుతూ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ చాటాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా క్రీడలను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌లో బాల బాలికల సబ్ జూనియర్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. జూడో క్రీడ బాలికలకు ఆత్మరక్షణలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పతక విజేత జి. నవీన్‌ను సన్మానించారు. ఈ నెల 14, 15 తేదీల్లో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచి కరీంనగర్ జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని జిల్లా జనరల్ సెక్రటరీ ఎస్. దామోదర్ ఆకాంక్షించారు. క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్న రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌తో పాటు కోచ్‌లు సాయిరాం, శ్యామ్‌లను మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జూడో అసోసియేషన్ అధ్యక్షుడు సాధవేని వినయ్ కుమార్, ఉపాధ్యక్షుడు గొరై శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ సిరికొండ రవీంద్రాచారి, గోలి సుధాకర్, శ్రీధర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- **ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

శేనార్తిమీడియా, రామడుగు :



రైతు సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండలం కొక్కెరకుంట, మోతె, రామడుగు, షానగర్, కిష్టాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించి, రైతును ఆదుకోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు దళారుల మోసాలకు గురికాకుండా, తమ పంటను నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని లబ్ధి పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రామడుగు మండల కేంద్రంలోని ఆర్ఎంపీ భవనంలో నూతన బోరు పంపును ప్రారంభించారు. తహసీల్దార్ కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 50 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు, 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతులపై రైతులకు అవగాహన



శేనార్తిమీడియా, రామడుగు :

పంటల సాగు, భూసార వృద్ధికి శాస్త్రీయ పద్ధతులపై రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని రైతులకు శాస్త్రవేత్తలకు శుక్రవారం అవగాహన కల్పించారు. బాబూ జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, రావే విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో వెలిచాల గ్రామంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఉపేందర్ విద్యార్థుల గ్రామీణ వ్యవసాయ అనుభవాలు, కార్యకలాపాలు, విశ్వవిద్యాలయం అమలు చేస్తున్న ప్రధాన కార్యక్రమాలను వివరించారు. కరీంనగర్ శాస్త్రవేత్త, సమన్వయ కర్త డాక్టర్ పి.మధుకర్ రావు చేపడుతున్న రైతు సంక్షేమ, విస్తరణ కార్యక్రమాలను వివరించారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో అనుసరించాల్సిన పంటల మార్పిడి విధానాలు, ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రణాళికలపై అవగాహన కల్పించారు. సదస్సులో భాగంగా వ్యవసాయ ప్రదర్శన ద్వారా ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన సాగు పద్ధతులు, నూతన వ్యవసాయ విధానాలను రైతులకు పరిచయం చేశారు. వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ, మెరుగైన పంటల యాజమాన్య పద్ధతులు, విత్తన శుద్ధి, సమగ్ర సస్యరక్షణ మరియు స్థిరమైన వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల నర్సింగారావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇ.రజినీకాంత్, జి.ఉషారాణి, అరుణ్ బాబు, రాజేంద్రప్రసాద్, సతీష్, అనిల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్, ఏడీఏలు, ఏహో, ఏఈవోలు, 300 మంది రైతులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేత

శేనార్తి మీడియా, శంకరపట్నం:

అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కన్నాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి కుమార్ కుటుంబానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అండగా నిలిచారు. మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుమార్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఈ ఎల్ఓసీ బాధిత కుటుంబానికి అందించడంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు కనకం సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు, గద్దపాక గ్రామ ఉపసర్పంచ్ జంగా జైపాల్, ముత్తారం గ్రామ బూత్ అధ్యక్షుడు కనకం రాజయ్య బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ అందజేశారు. ఆపద సమయంలో అండగా నిలిచి వైద్య సహాయం అందించిన ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు తాళ్లపల్లి కుమార్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



మొలంగూర్ జడ్పీహెచ్ఎస్‌లో మాక్ ఎన్నికలు

- **హెడ్‌బాయ్‌గా రిషిదర్,**
- **హెడ్‌గర్ల్ గా రేష్మ విజయం**

శేనార్తి మీడియా, శంకరపట్నం:

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు మొలంగూర్ జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం నిర్వహించిన మాక్ ఎన్నికలు ఉత్సాహంగా సాగాయి. హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ పదవులకు ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ పోలింగ్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ తెలిపారు. మొత్తం 45 మంది ఓటర్లకు గాను 36 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 82 శాతం పోలింగ్ నమోదైంది. ఓటు వేసిన వారిలో 18 మంది బాలికలు, 18 మంది బాలురు ఉన్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా సరిత, ఉమారాణి వ్యవహరించగా ఉపాధ్యాయ బృందం ఎన్నికల నిర్వహణలో సహకరించింది. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి, మధ్యాహ్నం ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఎన్నికల్లో హెడ్‌బాయ్‌గా ఎన్. రిషిదర్ తన సమీప ప్రత్యర్థి ఎస్. భరత్‌పై ఐదు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. హెడ్‌గర్ల్‌గా కొండ్ర రేష్మ తన ప్రత్యర్థిపై మూడు ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విజేతలు పేర్కొన్నారు

గ్రామ పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- **ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలి**
- **ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పరిశుభ్రత పాటించే కమిటీలను సన్మానిస్తాం**
- **అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

శేనార్తి మీడియా కరీంనగర్:

గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రజలకు ఆరోగ్యం, పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గ్రామ ఆరోగ్యం, పారిశుధ్యం, పోషకాహార కమిటీ (VHSNC) సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలకు ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, పరిశుభ్రత పాటించే VHSNC కమిటీలను సన్మానిస్తామని తెలిపారు. అనంతరం ఆరోగ్య శాఖకు చెందిన సులోచన VHSNC కమిటీల బాధ్యతలు, గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్య సంరక్షణపై వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధి రమేష్ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, మరుగుదొడ్ల వినియోగం, గ్రామ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. KVK శాస్త్రవేత్త ప్రశాంతి పోషకాహారం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రాకెట్ లెర్నింగ్ సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ అదనపు DM&HO ప్రభుదాస్, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ శ్రీలత, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి అడ్మిన్ లక్ష్మి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం



- **తెలంగాణలో ప్రతి వార్డు సభ్యుడికి రూ.5 వేల గౌరవ వేతనం చెల్లించాలి**
- **రూ.10 లక్షల ఆరోగ్య బీమా, రూ.20 లక్షల ప్రమాద బీమా కల్పించాలి**
- **తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంఘం అధ్యక్షుడు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

శేనార్తి మీడియా సిద్దిపేట:

రాష్ట్రవ్యాప్తంగా వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంఘం అధ్యక్షుడు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను మరింత విస్తరించాలని సూచించారు. సిద్దిపేటలో ఉమ్మడి మెదక్ జిల్లా వార్డు సభ్యుల ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎలుక శ్రీశైలం యాదవ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన అతికం రాజశేఖర్ గౌడ్, సంఘం గౌరవ అధ్యక్షుడు అందే బీరన్న మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షకు పైగా ఉన్న వార్డు సభ్యుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ప్రతి వార్డు సభ్యుడికి నెలకు రూ.5 వేల గౌరవ వేతనం, రూ.10 లక్షల ఆరోగ్య బీమా, ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబానికి రూ.20 లక్షల ప్రమాద బీమా అందించాలని డిమాండ్ చేశారు. వార్డు సభ్యుల సంక్షేమానికి రూ.500 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో అభివృద్ధి పనుల శిలాఫలకాలపై వారి పేర్లు కూడా ముద్రించి తగిన గుర్తింపు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం గత పది నెలలుగా పోరాటాలు కొనసాగిస్తున్నామని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బోట్ల కార్తీక్ ఆధ్వర్యంలో డిసెంబర్ 27న కరీంనగర్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు వార్డు సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు ఎలుక శ్రీశైలం యాదవ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు గంగాధర గంగ జమున వెంకటరమణ, రాష్ట్ర గౌరవ సలహాదారు గడప పాకాల లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, రాష్ట్ర సలహాదారు లక్ష్మీనారాయణ, బోదాసు మైసయ్య, పాలకుంట మల్లేశం, ఎల్లయ్య, రాజు, రాజయ్యతో పాటు వివిధ జిల్లాల సంఘం ప్రతినిధులు, వార్డు సభ్యుల నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇచ్చిన హామీ నెరవేరుస్తున్నాం



- **62 మందికి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**
- **మేయర్ మహంకాళి స్వామి**

శేనార్తి మీడియా రామగుండం:

నిరుపేదలకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. శుక్రవారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 2వ డివిజన్ జంఘాలపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యతో కలిసి ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. గతంలో పవర్‌హౌస్ కాలనీలో ప్రభుత్వ భూమిపై గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆయన సూచనల మేరకు 62 మంది లబ్ధిదారులకు స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ప్రొసీడింగ్స్ అందజేసినట్లు వివరించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాపాలన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెంగళ బాపు, కంకణాల మౌనిక రాజు, ముస్తఫా, నాయకులు కాల్వ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితుడికి 14 రోజుల రిమాండ్

శేనార్తి మీడియా, శంకరపట్నం:



దుర్గామాత నిమజ్జనం సందర్భంగా జరిగిన గొడవలో ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన నిందితుడిని కేశవపట్నం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. 2026 అక్టోబర్ 21న నిమజ్జనం సందర్భంగా తాడికల్ గ్రామానికి చెందిన జనగాం మణికంఠ, మొలుగురి హరీష్‌పై దాడి చేశాడు. ఈ ఘటనలో హరీష్ కంటి పైభాగంతో పాటు తలపై గాయాలయ్యాయి. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడు జనగాం మణికంఠను శుక్రవారం అరెస్టు చేసి హుజూరాబాద్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారించిన న్యాయమూర్తి అతడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శేఖర్ రెడ్డి హెచ్చరించారు

దివ్యాంగుల సేవలకు రాష్ట్రస్థాయి అవార్డులు

- **ఈ నెల 16లోగా దరఖాస్తులు అందించాలి**
- **జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి**

శేనార్తి మీడియా కరీంనగర్:

దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారతకు విశేష సేవలందించిన వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్రస్థాయి పురస్కారాలు అందించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి తెలిపారు. ఈ అవార్డుల కోసం కరీంనగర్ జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, సేవకులు, స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విశేష సేవలు అందించిన వారికి రాష్ట్రస్థాయి అవార్డులు ప్రదానం చేసి సత్కరించనున్నారు. అవార్డుల దరఖాస్తు నమూనా, మార్గదర్శకాలను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అర్హులు ఈ నెల 16వ తేదీలోగా ధ్రువీకరణ పత్రాలతో కూడిన దరఖాస్తులను జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, రూమ్ నంబర్ 7, నూతన కలెక్టరేట్ (ఐడీఓసీ), కరీంనగర్‌లో అందజేయాలని సూచించారు.



అక్షరాల్లో చిరంజీవి.. ద్వివేదుల విశాలాక్షి!

ఆధునిక తెలుగు సాహిత్యానికి కొత్త దిశ చూపిన రచయిత్రి

నేడు ద్వివేదుల విశాలాక్షి వర్ధంతి

తెలుగు సాహిత్యంలో స్త్రీ జీవితాన్ని కేవలం కుటుంబ పరిధికే పరిమితం చేయకుండా, ఆమె ఆలోచనలకు, ఆశయాలకు, ఆత్మగౌరవానికి అక్షరరూపమిచ్చిన విశిష్ట రచయిత్రి ద్వివేదుల విశాలాక్షి. సమాజంలోని అసమానతలను ప్రశ్నిస్తూ, మహిళల అంతరంగాన్ని ఆవిష్కరిస్తూ ఆధునిక తెలుగు సాహిత్యానికి కొత్త దిశ చూపిన సాహితీమూర్తి ఆమె. కథలు, నవలలు, వ్యాసాలు, రేడియో నాటికల ద్వారా సమాజంలోని విభిన్న సమ-స్యలను పాఠకుల ముందుంచారు. స్త్రీ స్వేచ్ఛ, వ్యక్తిత్వ వికాసం, కుటుంబ బంధాలు, సామాజిక అంతరాలు, మానవ సంబంధాల్లోని సంక్లిష్టతలను తన రచనల్లో సున్నితంగా చిత్రించారు. నవంబర్ 7న ఆమె వర్ధంతి సందర్భంగా తెలుగు సాహిత్యానికి అందించిన సేవలను స్మరించుకోవడం సముచితం.

1929 ఆగస్టు 15న విజయనగరంలో జన్మించిన ద్వివేదుల విశాలాక్షి విద్యాభ్యాసం కూ డా అక్కడే సాగింది. చిన్ననాటి నుంచే సాహిత్యంపై ఆసక్తి పెంచుకున్న ఆమె, తన చుట్టూ ఉన్న సమాజాన్ని నిశితంగా పరిశీలిస్తూ రచనా రంగంలోకి అడుగుపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, కుటుంబ వ్యవస్థలోని అంతర్గత సంఘర్షణలు, కుల వివక్ష, ఆర్థిక అసమానతలు వంటి అంశాలు ఆమె రచనలకు ప్రధాన ఇతివృత్తాలుగా నిలిచాయి. సామాన్యుల జీవితాల్లోని సుఖదుఃఖాలను సహజంగా చిత్రిస్తూ పాఠకుల మనసులను హత్తుకునే కథనశైలిని అలవర్చుకున్నారు. విశాలాక్షి రచనల్లో ప్రత్యేకంగా కనిపించే అంశం స్త్రీ పాత్రల వ్యక్తిత్వ చిత్రణ. సంప్రదాయాలకు తలవంచి జీవించే పాత్రలకే పరిమితం కాకుండా, స్వతంత్రంగా ఆలోచించే, నిర్ణయాలు తీసుకునే, ఆత్మగౌరవం కోసం పోరాడే మహిళలను కథానాయికలుగా తీర్చిదిద్దారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించాలనుకునే మహిళల ఆకాంక్షలను అక్షరాల్లో ఆవిష్కరించారు. స్త్రీ జీవితంలోని భావోద్వేగాలు, అంతరంగ సంఘర్షణలు, సామాజిక ఒత్తిళ్లను లోతుగా విశ్లేషించారు. మహిళల సమస్యలను కేవలం వ్యక్తిగత సమస్యలుగా కాకుండా సమాజ నిర్మాణంతో ముడిపడిన అంశాలుగా చూపించడం ఆమె రచనల ప్రత్యేకత. సరళమైన భాష, సహజమైన సంభాషణలు, హృదయానికి హత్తుకునే భావవ్యక్తీకరణ విశాలాక్షి రచనలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంక్లిష్టమైన సామాజిక అంశాలను సైతం సామాన్య పాఠకులకు అర్థమయ్యే రీతిలో వివరించగలిగారు. పాత్రల మనస్తత్వాన్ని విశ్లేషించడంలో ఆమె చూపిన ప్రతిభ పాఠకులను ఆలోచింపజేసింది. కథలోని సంఘటనల కంటే వాటి వెనుక ఉన్న మానవ సంబంధాలు, భావోద్వేగాలు, సా మాజిక పరిస్థితులకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. అందుకే ఆమె రచనలు వినోదాన్ని అం దించడమే కాకుండా సమాజాన్ని ప్రశ్నించే దృక్పథాన్ని పెంపొందించాయి. ద్వివేదుల విశా లాక్షి సాహిత్య ప్రస్థానంలో 13 నవలలు, మూడు కథా సంపుటాలు ప్రత్యేక స్థానాన్ని సం పాదించుకున్నాయి. వీటితోపాటు వ్యాసాలు, రేడియో నాటికలు, సామాజిక అంశాలపై అనేక రచనలు చేశారు. కుటుంబ సంబంధాల్లోని సున్నితత్వం, స్త్రీపురుష సంబంధాల్లోని సంక్లిష్టత, సామాజిక కట్టుబాట్లు, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాలను విభిన్న కోణాల్లో ఆవిష్కరించారు. సమాజంలోని వివక్షను, అసమానతలను ప్రశ్నిస్తూ మానవీయ విలువలను ప్రతిపాదించారు. ఆమె రచనలు ఇతర భాషల్లోకి కూడా అనువాదమై తెలుగు సాహిత్యానికి విస్తృత గుర్తింపు తీసుకువచ్చాయి. తరువాతి తరాల రచయితలకు ఆమె రచనా విధానం స్ఫూర్తిగా నిలిచింది. ఆంధ్రప్రభ నిర్వహించిన దీపావళి నవలల పోటీలో ఆమె రచించిన 'వైకుంఠపాళి' నవల మొదటి బహుమతిని సాధించింది. ఈ విజయం ఆమె సాహిత్య ప్రతిభకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. సాహిత్య రంగానికి అందించిన సేవలకు గృహలక్ష్మి స్వర్ణకంకణం, అడవి బాపిరాజు పురస్కారం, రాజాలక్ష్మి ఫౌండేషన్ పురస్కారం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ జ్యేష్ఠ సాహితీ పురస్కారం వంటి అనేక గౌరవాలు లభించాయి. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ కూడా అందుకున్నారు. ఈ పురస్కారాలు ఆమె రచనా ప్రతిభకు, సాహిత్య సేవలకు లభించిన గుర్తింపుగా నిలి చాయి. తెలుగు సాహిత్యంలో మహిళా రచయిత్రులు తమదైన స్వరాన్ని వినిపిస్తున్న కాలం లో ద్వివేదుల విశాలాక్షి ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు. మహిళలను కేవ లం కథల్లోని పాత్రలుగా కాకుండా ఆలోచనాపరులుగా, స్వతంత్ర వ్యక్తిత్వం కలిగిన మను షులుగా చిత్రించారు. సమాజంలోని అన్యాయాలను ప్రశ్నించే ధైర్యాన్ని తన కథానాయికలకు అందించారు. ఆమె రచనల్లో కనిపించే స్త్రీ చైతన్యం, సామాజిక స్పృహ, మానవీయ దృక్పథం నేటి తరానికీ ఆలోచనలను రేకెత్తిస్తాయి. 2014 నవంబర్ 7న విశాఖపట్నంలో ద్వివేదుల విశాలాక్షి కన్నుమూశారు. భౌతికంగా ఆమె దూరమైనప్పటికీ, సాహిత్య ప్రపంచంలో ఆమె సృష్టించిన పాత్రలు, ప్రతిపాదించిన భావాలు, ప్రశ్నించిన సామాజిక సమస్యలు నేటికీ ప్రాసంగికతను కోల్పోలేదు. అక్షరాలకు సామాజిక బాధ్యతను జోడించి, స్త్రీల ఆత్మగౌరవానికి సాహిత్య రూపమిచ్చిన రచయిత్రిగా ద్వివేదుల విశాలాక్షి తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆమె రచనలు భావితరాల రచయితలకు, పాఠకులకు నిరంతర స్ఫూర్తిగా నిలుస్తాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

క్యాన్సర్‌పై అవగాహనతోనే ఆరోగ్యానికి రక్షణ!

నవంబర్ 7న జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం





- తొలిదశలో గుర్తిస్తే మెరుగైన చికిత్సకు అవకాశం
- పొగాకు, మద్యపానం, అనారోగ్యకర అలవాట్లతో ముప్పు
- శరీరంలో అసాధారణ మార్పులను నిర్లక్ష్యం చేయొద్దు
- ఆరోగ్యకర జీవనశైలి, క్రమం తప్పని పరీక్షలే కీలకం
- క్యాన్సర్‌పై అపోహలు వీడి వైద్యులను సంప్రదించాలి

క్యాన్సర్ అనగానే భయం.. ఆ వ్యాధి సోకిందంటే ఇక జీవితం ముగిసినట్లేనన్న ఆందోళన.. కానీ వైద్యరంగంలో అందుబాటులోకి వచ్చిన ఆధునిక చికిత్సలు, వ్యాధిని తొలిదశలోనే గుర్తించే పరీక్షలు క్యాన్సర్‌పై పోరాటానికి కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయి. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించి సరైన చికిత్స అందిస్తే అనేక రకాల క్యాన్సర్లను నయం చేయవచ్చు. మరికొన్ని రకాల క్యాన్సర్లను దీర్ఘకాలం నియంత్రణలో ఉంచవచ్చు. అయితే వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడం, లక్షణాలను నిర్లక్ష్యం చేయడం, వైద్య పరీక్షలకు దూరంగా ఉండటం వంటి కారణాలతో కొందరు బాధితులు ఆలస్యంగా ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపు ప్రాధాన్యాన్ని తెలియజేయడం లక్ష్యంగా ప్రతి సంవత్సరం నవంబర్ 7న జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

క్యాన్సర్ అనేది శరీరంలోని కొన్ని కణాలు సాధారణ నియంత్రణను కోల్పోయి అసాధారణంగా పెరిగే వ్యాధి. ఆరోగ్యకరమైన కణాలు శరీర అవసరాలకు అనుగుణంగా పెరిగి విభజన చెందుతాయి. అయితే క్యాన్సర్ కణాలు అదుపు లేకుండా పెరిగి చుట్టుపక్కల కణజాలాల్లోకి చొచ్చుకుపోవడంతోపాటు కొన్ని సందర్భాల్లో శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపిస్తాయి. అనేక రకాల క్యాన్సర్లు కణితుల రూపంలో కనిపించినప్పటికీ రక్త క్యాన్సర్ వంటి కొన్ని రకాల్లో ఘన కణితులు ఏర్పడకపోవచ్చు. క్యాన్సర్ ఏ అవయవంలో ప్రారంభమైంది, ఎంతవరకు వ్యాపించింది, బాధితుడి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే అంశాలపై వ్యాధి తీవ్రత ఆధారపడి ఉంటుంది. **క్యాన్సర్ రావడానికి ఒకే ఒక్క కారణం ఉండదు. జన్యుపరమైన అంశాలు, జీవనశైలి, పర్యావరణ పరిస్థితులు, కొన్ని రకాల వైరస్ సంక్రమణలు వ్యాధి ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా పొగాకు వినియోగం అనేక రకాల క్యాన్సర్లకు ప్రధాన ప్రమాద కారకంగా నిలుస్తోంది. సిగరెట్లు, బీడీలు, పొగాకు ఉత్పత్తులు, గుట్కా, పాన్ మసాలాతో కలిపి వినియోగించే పొగాకు పదార్థాలు నోరు, గొంతు, ఊపిరితిత్తులు సహా పలు అవయవాలకు సంబంధించిన క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయి. మద్యపానం వల్ల కాలేయం, నోరు, గొంతు, అన్నవాహిక తదితర క్యాన్సర్ల ముప్పు పెరుగుతుంది. పొగాకు, మద్యపానం రెండింటినీ కలిపి వినియోగించే వారిలో కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం మరింత అధికమవుతుంది.** అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు కూడా కొన్ని రకాల క్యాన్సర్లకు దోహదం చేస్తాయి. పండ్లు, కూరగాయలు, పీచు పదార్థాలు తక్కువగా తీసుకోవడం, ప్రాసెస్ చేసిన మాంసాహారాన్ని అధికంగా వినియోగించడం వంటి అలవాట్లు కొన్ని క్యాన్సర్ల ప్రమాదంతో సంబంధం కలిగి ఉన్నాయి. కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్నవారిలో కొన్ని రకాల క్యాన్సర్లకు జన్యుపరమైన ముప్పు ఉండవచ్చు. హెపటైటిస్ బీ, సీ వైరస్‌ల వల్ల కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కొన్ని రకాల మానవ పాపిల్లోమా వైరస్ సంక్రమణలు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు ఇతర క్యాన్సర్లకు కారణమవుతాయి. అధిక అతినీలలోహిత కిరణాలు, అయోనీకరణ వికిరణానికి గురికావడం కూడా కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది. క్యాన్సర్ లక్షణాలు వ్యాధి రకం, ప్రభావిత అవయవం, దశను బట్టి మారుతుంటాయి. కారణం లేకుండా బరువు తగ్గడం, నిరంతర అలసట, శరీరంలో కొత్తగా గడ్డలు ఏర్పడటం, అసాధారణ రక్తస్రావం, దీర్ఘకాలంగా తగ్గని దగ్గు, దగ్గుతో రక్తం పడటం, మింగడంలో ఇబ్బంది, మానని పుండ్లు, మలమూత్ర విసర్జన అలవాట్లలో మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. అయితే ఈ లక్షణాలు కనిపించినంత మాత్రాన క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ కాదు. ఇతర అనారోగ్య సమస్యల వల్ల కూడా ఇవి రావచ్చు. లక్షణాలు కొనసాగుతున్నప్పుడు వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం. క్యాన్సర్ నివారణలో ఆరోగ్యకరమైన జీవనశైలి కీలక పాత్ర పోషిస్తుంది. పొగాకు ఉత్పత్తులకు పూర్తిగా దూరంగా ఉండటం, మద్యపానాన్ని నివారించడం, సమతుల ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం ద్వారా కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. హెపటైటిస్ బీ, మానవ పాపిల్లోమా వైరస్ నిరోధక టీకాలు కూడా సంబంధిత క్యాన్సర్ల నివారణకు దోహదపడతాయి. వ్యాయామం ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ క్యాన్సర్ కణాలను నేరుగా నాశనం చేస్తుందని భావించకూడదు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించిన ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ రాదని హామీ ఇవ్వలేము. క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించేందుకు తగిన పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యం. వయసు, కుటుంబ ఆరోగ్య చరిత్ర, వ్యక్తిగత ప్రమాద కారకాల ఆధారంగా వైద్యుల సూచనల మేరకు పరీక్షలు చేయించుకోవాలి. మహిళల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార నిర్దిష్ట పరిస్థితుల్లో ముందస్తు పరీక్షలు ఉపయోగపడతాయి. పొగాకు వినియోగించే వారు నోటి ఆరోగ్యాన్ని పరిశీలించుకోవడం, అనుమానాస్పద మార్పులు కనిపిస్తే వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరం. అన్ని రకాల క్యాన్సర్లను ఒకే పరీక్షతో గుర్తించడం సాధ్యం కాదనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలి. క్యాన్సర్ చికిత్సలో ప్రస్తుతం అనేక ఆధునిక విధానాలు అందుబాటులో ఉన్నాయి. వ్యాధి రకం, దశ, రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి శస్త్రచికిత్స, రేడియేషన్ చికిత్స, కీమోథెరపీ, లక్ష్యిత ఔషధ చికిత్స, రోగనిరోధక వ్యవస్థ ఆధారిత చికిత్స వంటి పద్ధతులను వైద్యులు ఎంపిక చేస్తారు. కొన్ని సందర్భాల్లో ఒకటి కంటే ఎక్కువ చికిత్సా విధానాలను కలిపి ఉపయోగిస్తారు. క్యాన్సర్ చికిత్స ప్రతి వ్యక్తికీ ఒకే విధంగా ఉండదు. వ్యాధి తీవ్రత, శరీరంలోని ఇతర అవయవాల పనితీరు, చికిత్సకు స్పందించే తీరును బట్టి వైద్యులు నిర్ణయాలు తీసుకుంటారు.

క్యాన్సర్ విషయంలో ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేస్తున్న మరో సమస్య అపోహలు. క్యాన్సర్ సోకితే తప్పకుండా మరణిస్తారనే భావన సరైంది కాదు. అలాగే క్యాన్సర్ ఒకరి నుంచి మరొకరికి సాధారణ స్పర్శ ద్వారా అంటుకునే వ్యాధి కూడా కాదు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వ్యక్తులకు కుటుంబ సభ్యులు, స్నేహితులు మానసికంగా అండగా నిలవడం ఎంతో అవసరం. వైద్యుల సూచనలు పాటిస్తూ చికిత్స కొనసాగించడం, పోషకాహారం తీసుకోవడం, అవసరమైన పునరావాస సేవలను పొందడం బాధితుల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఒక్కటే. క్యాన్సర్ గురించి భయపడటం కంటే దాని ప్రమాద కారకాలు, లక్షణాలు, నివారణ మార్గాలపై అవగాహన పెంచుకోవాలి. శరీరంలో అనుమానాస్పద మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్స, ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా క్యాన్సర్ వల్ల కలిగే ఆరోగ్య నష్టాన్ని తగ్గించుకోవచ్చు. అవగాహనే క్యాన్సర్‌పై పోరాటంలో తొలి అడుగు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

శనీశ్వర పూజతో అంతా శుభమే

శివ కేశవులకు ప్రీతి పాత్రం శని త్రయోదశి!

భక్తిశ్రద్ధలతో కొలిచే భక్తులకు శనీశ్వర పూజతో అంతా శుభమే జరుగుతుందని, శని త్రయోదశి పర్వదినం శివ కేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైనదని పండితులు వెల్లడించారు. "నీలాంజన సమాభాసం! రవిపుత్రం యమాగ్రజం; ఛాయా మార్తాండ సంభూతం! తం నమామి శనైశ్చరమ్!" అంటూ శనిదేవుడిని ఆరాధించడం వల్ల సకల కష్టాలు తొలగిపోతాయి. భారతీయుల జ్యోతిషశాస్త్రం ప్రకారం శనీశ్వరుడు నవగ్రహాలలో ఒక ముఖ్యమైన గ్రహం. సూర్యుడు, చంద్రుడు, రాహువు, కేతువులతో కలిపి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద ఉన్న ప్రతి చరాచర జీవుల పైన నిరంతరం ఉంటుంది. గ్రహ రూపంలో పూజింపబడే శని దేవుడికి వారంలో ఏడవ రోజైన శనివారం అధిపతిగా ఉంటుంది. అతి నెమ్మదిగా కదిలేవాడు కాబట్టి అయనకు శనైశ్చరుడు, మందగమనుడు అనే పేర్లు వచ్చాయి. సూర్యుని చుట్టూ ఒకసారి తిరిగేందుకు శనికి 30 సంవత్సరాల సమయం పడుతుంది. సూర్యభగవానునికి, ఛాయాదేవికి జన్మించిన శనిదేవుడు జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని నిరూపించడానికి సూర్యగ్రహణ సమయంలో జన్మించారు. దేవతల్లో శని దేవుడికి అత్యంత విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమధర్మరాజుకు అన్నగా నిలుస్తారు. జాతకంలో ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని ప్రభావాలు ఉన్నప్పుడు మనుషులు అనేక కష్టాలు ఎదుర్కొంటారు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే కఠిన ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయకారిగా మారడంతో పాటు పూర్వజన్మ పాపాలను తొలగిస్తుంది. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే



అమావాస్య రోజున శని జయంతి జరుపుకుంటారు. పురాణాల ప్రకారం వినాయకుడిని చూసినప్పుడు శని దృష్టి పడి బాల గణపతి తలను కోల్పోవడం, పరిహసించిన విక్రమాదిత్యుడు శని శాపం వల్ల కష్టాలు అనుభవించి ఆ తర్వాత భక్తితో ప్రార్థించి పూర్వ వైభవం పొందడం వంటి అనేక కథనాలు శనిదేవుని మహత్యాన్ని చాటుతున్నాయి. అలాగే హనుమంతుడు ఇచ్చిన నూనె వల్ల శనిదేవుని గాయాలు మానడం చేత, శనికి నూనె సమర్పించే సంప్రదాయం ప్రారంభమైంది. శని దోషాలతో బాధపడేవారు శని త్రయోదశి రోజున నల్ల నువ్వుల నూనెతో తైలాభిషేకం చేయడం, ఉపవాస దీక్ష పాటించడం, రావిచెట్టుకు ప్రదక్షిణాలు చేసి ఆవనూనెతో దీపం వెలిగించడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయి. నల్లని వస్తువులు, మినప్పప్పు, నల్లని బట్టలు, గొడుగు దానం చేయడం, చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇవ్వడం వల్ల శని భగవానుడు సంతుష్టుడవుతాడు. శనివారానికి స్థితికారకుడైన శ్రీమన్నారాయణుడు, త్రయోదశికి అధిపతియైన పరమశివుడు మూలకారకులు కావడంతో శని త్రయోదశి శనికి అత్యంత ఇష్టమైన రోజైంది. క్షీరసాగర మథనంలో ఉద్భవించిన హలాహలాన్ని దిగమింగిన శివుడికి కృతజ్ఞతలు చెప్పేందుకు దేవతలంతా వెళ్లిన తిథి కూడా త్రయోదశి కావడం విశేషం. శని త్రయోదశి ప్రదోష సమయాన పరమశివుడికి అభిషేకం, శనీశ్వరునికి శాంతి పూజలు చేయడం వల్ల సమస్త చెడు ప్రభావాలు తొలగి అదృష్టం కలిసివస్తుందని అర్చకులు తెలిపారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

నాలుగేళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు టీమిండియా!

జనవరి 2027లో భారత జట్టు పర్యటనకు సన్నాహాలు

- మూడు వన్డేలు, మూడు టీ20ల నిర్వహణకు ప్రతిపాదనలు
- రెండుసార్లు వాయిదా పడిన పర్యటనకు ఎట్టకేలకు కదలిక
- జింబాబ్వే సిరీస్ షెడ్యూల్ మారే అవకాశం
- ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ నేపథ్యంలో తేదీల సర్దుబాటు సవాల్
- కేంద్ర ప్రభుత్వ అనుమతుల తర్వాతే తుది నిర్ణయం



న్యూఢిల్లీ, నవంబర్ 6 : దాదాపు నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటించేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. గతంలో రెండుసార్లు వాయిదా పడిన టీమిండియా బంగ్లాదేశ్ పర్యటనను జనవరి 2027లో నిర్వహించేందుకు ఇరు దేశాల క్రికెట్ బోర్డులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ పర్యటనలో భాగంగా భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లతో కూడిన ఆరు పరిమిత ఓవర్ల పోటీలను నిర్వహించాలని భావిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అయితే భారత క్రికెట్ నియంత్రణ మండలి, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఇప్పటివరకు ఈ పర్యటనపై అధికారిక ప్రకటన చేయలేదు. ఇరు బోర్డుల మధ్య చర్చలు చివరి దశకు చేరుకున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. భారత జట్టు చివరిసారిగా 2022 డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో పర్యటించింది. ఆ సందర్భంగా ఇరు జట్ల మధ్య మూడు వన్డేలు, రెండు టెస్టు మ్యాచ్‌లు జరిగాయి. ఆ తర్వాత పలు కారణాలతో ద్వైపాక్షిక సిరీస్‌ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. గతంలో నిర్ణయించిన పర్యటనలు రెండుసార్లు వాయిదా పడటంతో భారత జట్టు మళ్లీ బంగ్లాదేశ్ గడ్డపై ఎప్పుడు అడుగుపెడుతుందనే ప్రశ్న నెలకొంది. తాజాగా జనవరి 2027లో పర్యటన నిర్వహించే అవకాశాలపై చర్చలు జరుగుతున్నట్లు వార్తలు రావడంతో నాలుగేళ్ల నిరీక్షణకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే ఈ పర్యటనను భారత జట్టు ఇప్పటికే ప్రతిపాదించిన అంతర్జాతీయ మ్యాచ్‌ల కార్యక్రమంలో సర్దుబాటు చేయడం ప్రధాన సవాలుగా మారింది. జనవరి 3 నుంచి 9 వరకు జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్ నిర్వహించాల్సి ఉన్నట్లు సమాచారం. అనంతరం జనవరి 21 నుంచి ఆస్ట్రేలియాతో ప్రతిష్ఠాత్మక బోర్డర్--గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానున్నట్లు పేర్కొంటున్నారు. ఈ రెండు సిరీస్‌ల మధ్య బంగ్లాదేశ్‌తో ఆరు మ్యాచ్‌లను నిర్వహించేందుకు తగిన సమయం లభిస్తుందా అనే అంశంపై బోర్డులు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ పర్యటనకు అవకాశం కల్పించేందుకు జింబాబ్వేతో జరగాల్సిన మూడు వన్డేల సిరీస్ తేదీలను మార్చే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారిక నిర్ణయం వెలువడలేదు. ఆస్ట్రేలియాతో కీలకమైన టెస్టు సిరీస్‌కు ముందు భారత ఆటగాళ్లకు తగిన విశ్రాంతి, సాధన సమయం అవసరమవుతుందని భావిస్తున్నారు. దీంతో ఆటగాళ్ల పనిభారం, ప్రయాణాలు, మ్యాచ్‌ల మధ్య విరామం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తుది కార్యక్రమాన్ని రూపొందించాల్సి ఉంది. మరోవైపు భారత్, బంగ్లాదేశ్ మధ్య ఇటీవల నెలకొన్న పరిణామాలు కూడా క్రికెట్ సంబంధాలపై ప్రభావం చూపినట్లు కథనాలు వెలువడ్డాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల నేపథ్యంలో తలెత్తిన వివాదాలు, బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌కు సంబంధించిన పరిణామాలు ఇరు దేశాల క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీశాయి. ఈ వివాదాల ప్రభావంతో ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాల్లో ప్రతిష్టంభన ఏర్పడినట్లు ప్రచారం జరిగింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిణామాలు, క్రికెట్ బోర్డు నాయకత్వ మార్పుల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత బోర్డుతో సంప్రదింపులు ముందుకు సాగుతున్నట్లు కథనాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ పరిణామాలపై ఇరు బోర్డుల నుంచి అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. బంగ్లాదేశ్ పర్యటనను ఖరారు చేయడానికి ముందు బీసీసీఐ కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఇరు దేశాల మధ్య సంబంధాలు, భద్రతా పరిస్థితులు, ఆటగాళ్ల ప్రయాణ ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. బోర్డుల మధ్య చర్చలు సానుకూలంగా ముగిసి, ప్రభుత్వ అనుమతులు లభిస్తే జనవరి 2027లో భారత జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటించే అవకాశం ఉంది. అదే జరిగితే 2022 డిసెంబర్ తర్వాత దాదాపు నాలుగేళ్ల విరామానికి తెరపడినట్లవుతుంది. అయితే అధికారిక ప్రకటన వెలువడే వరకు ఈ పర్యటనను ప్రతిపాదనగానే పరిగణించాల్సి ఉంటుంది.



ప్రధాని మోదీని కలిసిన సూర్యకుమార్ యాదవ్

సతీసమేతంగా ప్రధానితో ప్రత్యేక భేటీ

ప్రపంచకప్ స్వర్ణ పతకంతో సందడి చేసిన క్రికెటర్

న్యూఢిల్లీ, నవంబర్ 6 : భారత టీ20 క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో తన భార్య దేవీశా శెట్టితో కలిసి ప్రధానిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్యకుమార్ యాదవ్ దంపతులు ప్రధానితో కొంతసేపు ముచ్చటించారు. 2026 టీ20 ప్రపంచకప్ విజేతగా అందుకున్న స్వర్ణ పతకాన్ని సూర్యకుమార్ మెడలో ధరించి కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ భేటీలో సూర్యకుమార్ దంపతులతోపాటు ఓ చిన్నారి కూడా పా ల్గొంది. ఆ బాలిక కన్నడ భాషలో వినాయకుడి భక్తి కీర్తనలను ఆలపించి ప్రధాని మోదీని ఆకట్టుకుంది. చిన్నారి పాటను ప్రధాని ఆసక్తిగా విన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను ప్రధాని తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్నారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో ఆసక్తిని రేకెత్తించింది. మరోవైపు దీపావళి పండుగ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ ప్రధాని మోదీ శ్రీరాముడి అయోధ్య రాకను ప్రస్తావించారు. పద్నాలుగేళ్ల వనవాసం అనంతరం శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని దీపావళి వేడుకలు నిర్వహించుకునే సంప్రదాయాన్ని గుర్తుచేశారు. దీపాల వెలుగులతో అయోధ్య నగరం, సరయూ నదీ తీరం దివ్యంగా ప్రకాశించాయని పేర్కొన్నారు. ఆ శుభప్రదమైన క్షణాలు దీపావళి వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకువచ్చాయని వివరించారు. ప్రధానితో సూర్యకుమార్ యాదవ్ దంపతుల భేటీ, చిన్నారి ఆలపించిన భక్తి గీతాలు సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి.

సన్‌రైజర్స్‌తో సీఎస్కే భారీ ట్రేడ్ డీల్



లివింగ్‌స్టోన్‌తో పాటు మరో ఆల్‌రౌండర్ జట్టులోకి..?

హైదరాబాద్, నవంబర్ 6 : ఐపీఎల్ 2027 సీజన్ మినీ వేలానికి ముందే చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీల మధ్య ఒక కీలకమైన నాలుగు ఆటగాళ్ల ట్రేడ్ డీల్ విజయవంతంగా ముగిసింది. సీఎస్కే జట్టు తమ వద్ద ఉన్న ఎడమచేతి వాటం పేసర్ ఖలీల్ అహ్మద్, ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ నాథన్ ఎల్లిస్‌లను సన్‌రైజర్స్‌కు బదిలీ చేయగా.. వారి స్థానంలో ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్, ఆస్ట్రేలియా యంగ్ సీమ్-బౌలింగ్ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్‌లను చెన్నై జట్టులోకి దక్కించుకుంది. గత వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ లియామ్ లివింగ్‌స్టోన్‌ను రూ.13 కోట్లకు కొనుగోలు చేసినప్పటికీ, తాజా ట్రేడ్ ఒప్పందంలో భాగంగా అతడు రూ.6 కోట్ల తగ్గించబడిన సవరించిన ధరకే సీఎస్కేలో చేరనున్నాడు. మరోవైపు ఆస్ట్రేలియా యువ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ తన ప్రస్తుత ఒప్పంద ధర అయిన రూ.3 కోట్లకే చెన్నై ఫ్రాంచైజీలో చేరనున్నాడు. అదే సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఖలీల్ అహ్మద్‌ను అతని పాత కాంట్రాక్ట్ విలువ రూ.4.8 కోట్లకు, నాథన్ ఎల్లిస్‌ను రూ.2 కోట్లకు సొంతం చేసుకుంది.2026 వేలంలో జాక్ ఎడ్వర్డ్స్ కోసం సీఎస్కే, సన్‌రైజర్స్ మధ్య తీవ్ర పోటీ నెలకొనగా చివరకు హైదరాబాద్ ఫ్రాంచైజీ అతడిని దక్కించుకుంది. అయితే పాదానికి తీవ్ర గాయం కావడంతో అతడు గత సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఆ వేలంలో కాంట్రాక్ట్ పొందిన అన్‌క్యాప్డ్ విదేశీ ఆటగాళ్లలో ఎడ్వర్డ్స్ ఒక్కడే కావడం గమనార్హం. ఇటీవల ఆస్ట్రేలియా తరఫున వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఎడ్వర్డ్స్, దక్షిణాఫ్రికాతో జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన తన రెండో వన్డేలోనే ఐదు వికెట్లు పడగొట్టి తన సత్తా చాటాడు. ఇక ఖలీల్ అహ్మద్ విషయానికొస్తే అతనికి సన్‌రైజర్స్ హైదరాబాద్ కొత్తేమీ కాదు. 2018 నుంచి 2021 వరకు సన్‌రైజర్స్ తరఫున ఆడిన అతడు, 2026 ఐపీఎల్‌లో సీఎస్కే తరఫున 5 మ్యాచ్‌లు ఆడి తొడ కండరాల గాయంతో సీజన్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు మళ్లీ హైదరాబాద్ జట్టులోకి చేరి, ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి ట్రేడ్ ద్వారా వచ్చిన నటరాజన్‌తో కలిసి బౌలింగ్ విభాగంలో కీలక పాత్ర పోషించనున్నాడు. లియామ్ లివింగ్‌స్టోన్ రాకతో సీఎస్కే మిడిలార్డర్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ మరో బలమైన ప్రత్యామ్నాయం లభించనుంది. ఇప్పటివరకు 370 టీ20 మ్యాచ్‌ల్లో 8,595 పరుగులు సాధించడంతో పాటు ఆఫ్ స్పిన్, లెగ్ స్పిన్ బౌలింగ్‌తో 171 వికెట్లు తీశాడు. ఇటీవల యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్‌లో గ్లాస్గో కాస్మిక్ తరఫున పది ఇన్నింగ్స్‌ల్లో 219 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2027 వేలానికి ముందు ఆటగాళ్ల రిటెన్షన్, విడుదల జాబితాలను సమర్పించేందుకు జట్లకు ఇచ్చిన గడువును బీసీసీఐ రెండు రోజులు పొడిగించింది. నవంబర్ 15గా ఉన్న తుది గడువును నవంబర్ 17 వరకు విస్తరించగా, ఐపీఎల్ 2027 మినీ వేలం డిసెంబర్ 16న గోవా వేదికగా నిర్వహించేందుకు నిర్ణయించారు.



విశాఖలో తొలి వన్డే..

బీసీసీఐ కీలక నిర్ణయం..

విశాఖపట్నం, నవంబర్ 6 : భారత్, శ్రీలంక జట్ల మధ్య జరగనున్న ప్రతిష్టాత్మక వన్డే సిరీస్‌లో తొలి మ్యాచ్ వేదిక మారింది. తొలుత ఈ మ్యాచ్‌ను దేశ రాజధాని ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ.. తాజాగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వేదికను ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నానికి మారుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో తొలి వన్డే మ్యాచ్ డిసెంబరు 13న విశాఖపట్నంలోని ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఢిల్లీలో తీవ్రంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, మైదానంలో చేపట్టాల్సిన పునరుద్ధరణ పనుల నేపథ్యంలో ఈ మార్పు చేసినట్లు బీసీసీఐ అధికారికంగా వెల్లడించింది. చలికాలంలో రాజధాని ఢిల్లీలో సాధారణంగా వాయు కాలుష్యం అధికంగా ఉండటంతో పాటు అరుణ్ జైట్లీ స్టేడియంలో అవుట్‌ఫీల్డ్‌ను తిరిగి సిద్ధం చేసే పనులు చేపట్టాల్సి ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో మ్యాచ్ వేదికను మార్చాలని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) బీసీసీఐని కోరింది. డీడీసీఏ చేసిన అభ్యర్థనను తీవ్రంగా పరిశీలించిన బీసీసీఐ.. ప్రతికూల వాతావరణం వల్ల మ్యాచ్‌కు అంతరాయం కలిగే అవకాశం ఉండడం, స్టేడియంలో ప్రతిపాదిత పునరుద్ధరణ పనుల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని వేదిక మార్పునకు ఓకే చెప్పింది. డిసెంబరు 13న జరగనున్న తొలి వన్డేను విశాఖపట్నంలోనే నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. శ్రీలంక జట్టు భారత పర్యటనలో భాగంగా మొత్తం మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. డిసెంబరు 13న విశాఖపట్నంలో తొలి వన్డేతో ఈ ద్వైపాక్షిక సిరీస్ ఘనంగా ప్రారంభం కానుంది. అనంతరం రెండో వన్డే డిసెంబరు 16న బెంగళూరులో, మూడో వన్డే డిసెంబరు 19న అహ్మదాబాద్‌లో జరగనున్నాయి. వన్డే సిరీస్ ముగిసిన వెంటనే పొట్టి ఫార్మాట్ టీ20 పోటీలు ప్రారంభమవుతాయి. డిసెంబరు 22న రాజ్‌కోట్‌లో తొలి టీ20, డిసెంబరు 24న కటక్‌లో రెండో టీ20, డిసెంబరు 27న పుణెలో మూడో టీ20 జరగనుంది.

భారత్, శ్రీలంక సిరీస్ పూర్తి షెడ్యూల్:

డిసెంబరు 13: తొలి వన్డే – విశాఖపట్నం
డిసెంబరు 16: రెండో వన్డే – బెంగళూరు
డిసెంబరు 19: మూడో వన్డే – అహ్మదాబాద్
డిసెంబరు 22: తొలి టీ20 – రాజ్‌కోట్
డిసెంబరు 24: రెండో టీ20 – కటక్

ఐపీఎల్‌లో మరో సంచలనం..

రూ.40 కోట్లు కావాలంటున్న టాప్ ప్లేయర్లు!

హైదరాబాద్, నవంబర్ 6 : ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపీఎల్) వేలం చరిత్రలోనే సరికొత్త సంచలనాత్మక పరిణామం చోటుచేసుకోబోతోందా అంటే అవుననే సమాధానమే ధ్వనిస్తోంది. రాబోయే మెగా వేలానికి ముందే కొందరు భారత స్టార్ ఆటగాళ్లు తమ ఫ్రాంచైజీల ముందు ఊహించని భారీ రిటెన్షన్ ఫీజు డిమాండ్లను ప్రతిపాదించినట్లు విశ్లేషణలు వస్తున్నాయి. తమను జట్టులోనే కొనసాగించాలంటే ఏకంగా రూ. 40 కోట్ల భారీ మొత్తం చెల్లించాల్సిందేనని కొందరు టాప్ ప్లేయర్లు తమ యాజమాన్యాలకు స్పష్టం చేసినట్లు ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్ క్రిక్‌బజ్ నివేదిక ద్వారా వెల్లడైంది. ప్రస్తుతం జరగనున్న ఐపీఎల్ 2027 మినీ వేలం ప్రస్తుత మూడేళ్ల వేలం సైకిల్‌లో చివరిది కానుండగా, 2028 సీజన్ కోసం రాబోయే మెగా వేలంపైనే అందరి కొత్తగా రూపకల్పన చెందాల్సి ఉంటుంది. క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. కనీసం ఇద్దరు మార్క్యూ టాప్ ప్లేయర్లు తాము జట్టులో ఉండాలంటే రూ. 40 కోట్ల ఆఫర్ ఉండాలని మెలిక పెట్టగా, మరికొందరు ఫ్రాంచైజీలను నాయకత్వ బాధ్యతలు (కెప్టెన్సీ) కూడా డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ చరిత్రలో వేలం వేదికపై ఇప్పటివరకు పలికిన అత్యధిక ధర రూ. 27 కోట్లు కాగా, 2025 మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ రిషభ్ పంత్‌ను ఈ భారీ మొత్తానికి దక్కించుకుంది. ఆ సమయానికి ఒక జట్టు యొక్క పర్స్ పరిమితి రూ. 120 కోట్లుగా ఉండగా, రాబోయే మెగా వేలం నాటికి ప్రతీ ఫ్రాంచైజీ పర్స్ పరిమితిని రూ. 150 కోట్లకు పెంచే దిశగా బీసీసీఐ అడుగులు వేస్తున్నట్లు సమాచారం. పర్స్ రూ. 150 కోట్లకు చేరితే, ఒకే ఆటగాడికి రూ. 40 కోట్లు ఇవ్వాల్సి రావడం జట్టు మొత్తం బడ్జెట్‌లో 25 శాతానికి పైగా ఆక్రమిస్తుంది.



జాబితాలను సమర్పించే గడువును బీసీసీఐ నవంబరు 17 వరకు పొడిగించింది. ఈ మినీ వేలం డిసెంబరు 16న గోవా వేదికగా జరగనుంది. ఇప్పటికే రిషభ్ పంత్ లక్నో నుంచి ఢిల్లీ క్యాపిటల్స్‌కు మళ్లీ ట్రేడ్ కాగా, కుల్దీప్ యాదవ్ లక్నోకు, టి. నటరాజన్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మారడం వంటి కీలక పరిణామాలు ట్రేడింగ్ విండోలో



నా వనవాసం ఎప్పుడు ముగుస్తుంది?

మాజీ భార్య ట్యాగ్‌పై నటి రేణు దేశాయ్ ఆవేదన!

హైదరాబాద్, నవంబర్ 6 : ప్రముఖ నటి, నిర్మాత రేణు దేశాయ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అధికారికంగా విడాకులు తీసుకుని సుమారు 14 సంవత్సరాలు పూర్తయినప్పటికీ, సమాజం ఇప్పటికీ తనను కేవలం పవన్ కల్యాణ్ మాజీ భార్యగానే చూస్తోందని, తనకంటూ ఒక స్వతంత్రమైన గుర్తింపును ఇవ్వడం లేదని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె తన వ్యక్తిగత జీవితంలోని కష్టాలు, నిరంతరం ఎదుర్కొంటున్న సోషల్ మీడియా ట్రోలింగ్‌పై మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా రేణు దేశాయ్ మాట్లాడుతూ.. “తెలుగు ప్రజలందరికీ నేను ఒకటే విన్నవించాలనుకుంటున్నాను. చాలామంది నా జీవితం కేవలం ‘బద్రి’ సినిమాతోనే ప్రారంభమైందని భావిస్తుంటారు. అంతకుముందు నాకు ఎలాంటి సొంత జీవితమే లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. మాకు అధికారికంగా విడాకులు వచ్చి ఇప్పటికే 14 ఏళ్లు పూర్తయ్యాయి. రామాయణంలో శ్రీరాముడు కూడా 14 ఏళ్లు మాత్రమే వనవాసం చేశాడు. మరి నా జీవితంలో సాగుతున్న ఈ మానసిక క్షోభ, ఈ మానసిక వనవాసం ఎప్పుడు ముగుస్తుంది?” అంటూ తీవ్ర భావోద్వేగంతో ప్రశ్నించారు. తన సొంత ప్రతిభ, సాధించిన విజయాల గురించి ప్రస్తావిస్తూ.. 2012లో విడాకులు తీసుకున్న తర్వాత తాను ఇంట్లో ఖాళీగా కూర్చోలేదని స్పష్టం చేశారు. సొంతంగా ఒక మరాఠీ సినిమాను నిర్మించానని, అది బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిందని గుర్తు చేశారు. ఆ తర్వాత మరో చిత్రానికి కథ అందించడంతో పాటు దర్శకత్వం, నిర్మాణ బాధ్యతలు కూడా స్వయంగా నిర్వహించానని తెలిపారు. అంతేకాకుండా పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయనిర్ణేతగా పనిచేశానని, కవితలు రాశానని, ఇప్పుడు మళ్లీ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నానని వివరించారు. నాకంటూ ఎలాంటి స్వతంత్ర గుర్తింపు, టాలెంట్ లేకపోతే నాకు ఇన్ని విభిన్న రంగాల్లో అవకాశాలు ఎందుకు వస్తాయని ఆమె ప్రశ్నించారు. సమాజంలో కొందరు వ్యక్తులు ఆయన లేకపోతే అసలు ఆమెకు బతికే అర్హతే లేదన్నట్లుగా దిగజారి మాట్లాడుతుంటారని, ఇతరుల వ్యక్తిగత జీవితాలను విమర్శించే ముందు కాస్త ఆలోచించాలని రేణు దేశాయ్ స్పష్టం చేశారు.



శార్వరి ఆశలన్నీ ఆ సినిమాపైనే!

‘ముంజ్యా’ తర్వాత మరో భారీ విజయం కోసం ఎదురుచూపులు

హైదరాబాద్, నవంబర్ 6 : బాలీవుడ్ యువ హీరోయిన్ శార్వరి వాగ్ ప్రస్తుతం తన కెరీర్‌లో తీవ్రమైన ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ‘బంటీ ఔర్ బబ్లీ 2’ సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైన ఈ భామ.. ‘ముంజ్యా’ చిత్రంతో అనూహ్య విజయాన్ని సాధించి విపరీతమైన గుర్తింపు తెచ్చుకుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్‌తో వరుసగా బాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థల నుంచి భారీ అవకాశాలు అందుకున్నప్పటికీ, ఆ విజయాన్ని ముందుకు కొనసాగించడంలో మాత్రం తడబడుతోంది. ముంజ్యా తర్వాత శార్వరి ఖాతాలో మరో భారీ హిట్ పడకపోవడం ఆమె కెరీర్‌ను రక్షణాత్మక ధోరణిలోకి నెట్టింది. శార్వరి నటించిన ‘వేద’ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘోరంగా నిరాశపరిచింది. ఈ ఏడాది విడుదలైన ‘మై వాపస్ ఆవూంగా’ కూడా ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయిలో ఆదరణను అందుకోలేకపోయింది. ఇక ప్రతిష్టాత్మక యశ్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ నిర్మించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ ‘ఆల్ఫా’ కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ సినిమాలో ప్రధాన పాత్రలో అలియా భట్ నటించగా.. శార్వరి తన నటన, సాహసోపేతమైన యాక్షన్ సన్నివేశాలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అలియాకు పోటీ ఇచ్చేలా తన పాత్రలో రాణించినప్పటికీ.. సినిమా ఓవరాల్ ఫలితం ఆమెకు ఆశించిన తిరుగులేని గుర్తింపును తీసుకురాలేకపోయింది. వరుస పరాజయాలతో వెనకపడిపోయిన శార్వరి.. ఇప్పుడు రాబోయే ‘యే ప్రేమ్ మోల్ లియా’ సినిమాపైనే తన ఆశలన్నీ పెట్టుకుంది. బాలీవుడ్‌లో ఫీల్‌గుడ్ ప్రేమకథా చిత్రాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సూరజ్ బర్జాత్యా ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఆయుష్మాన్ ఖురానాకు జోడీగా శార్వరి నటిస్తోంది. ప్రముఖ రాజశ్రీ ప్రొడక్షన్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. దాదాపు 11 ఏళ్ల తర్వాత దర్శకుడు సూరజ్ బర్జాత్యా, ప్రముఖ సంగీత దర్శకుడు హిమేష్ రేషమియా కలిసి పనిచేస్తుండటం ఈ చిత్రంపై బాలీవుడ్ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. నవంబర్ 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో పాటు వచ్చే ఏడాది విడుదల కానున్న ‘బేపర్వా’ కూడా శార్వరి కెరీర్‌కు అత్యంత కీలకంగా మారనుంది. ‘యే ప్రేమ్ మోల్ లియా’ చిత్రంతో శార్వరి మళ్లీ హిట్ల బాట పడుతుందా లేదా అనేది వేచి చూడాలి.

బాలయ్య ‘దాదా’లో క్రేజీ ఐటెం సాంగ్..

థమన్ ఈసారి కూడా మాస్ బీట్‌తో దుమ్ములేపనున్నాడా?



హైదరాబాద్, నవంబర్ 6 : నందమూరి నటసింహం బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో ‘దాదా’ ఒకటి. గతంలో బాలయ్యతో ‘వీరసింహారెడ్డి’ వంటి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందించిన మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. భారీ అంచనాల మధ్య శరవేగంగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు చిత్ర బృందం ఎంతో కష్టపడుతోంది. మరోవైపు ఈ సినిమాకు స్వరాలు సమకూరుస్తున్న సంగీత సంచలనం ఎస్.ఎస్. థమన్ వర్క్ పట్ల అభిమానుల్లో విపరీతమైన అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాలో ఒక ఊపేసే ఐటెం సాంగ్ ఉండబోతోందనే ప్రచారం సినీ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. టాలీవుడ్‌లో బాలకృష్ణ, థమన్ కాంబినేషన్‌కు ప్రత్యేకమైన తిరుగులేని క్రేజ్ ఉంది. వీరిద్దరి కలయికలో వచ్చిన గత చిత్రాల పాటలు, నేపథ్య సంగీతం (దీ+వీ) అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా బాలయ్య మాస్ ఇమేజ్‌కు సరిగ్గా సరిపోయేలా థమన్ అందించే పవర్‌ఫుల్ బాణీలు థియేటర్లలో ప్రేక్షకులతో విజిల్స్ వేయిస్తుంటాయి. గతంలో వీరి కాంబినేషన్ తెచ్చిన మాస్ ఆల్బమ్స్ సూపర్ హిట్ కావడంతో ‘దాదా’ సినిమా సంగీతంపై కూడా అంచనాలు ఆకాశాన్ని తాకాయి. బాలకృష్ణ సినిమాల్లో ప్రత్యేక ఐటెం సాంగ్స్‌కు ఎప్పుడూ ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుంది. మాస్ ప్రేక్షకులను థియేటర్లలో కుర్చీల్లో కూర్చోనీయకుండా ఊపేసేలా థమన్ అందించే బీట్స్ ఈ పాటలకు మరింత ఎనర్జీ ఇస్తుంటాయి. ఇప్పుడు ‘దాదా’ చిత్రంలో కూడా ఒక అదిరిపోయే ప్రత్యేక పాట ఉండబోతున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వినిపిస్తుండగా, దీనికోసం థమన్ పక్కా మాస్ బీట్స్ సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ ప్రత్యేక పాటలో బాలయ్య సరసన స్టెప్పులు వేసే క్రేజీ బ్యూటీ ఎవరనే అంశం ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. గతంలో బాలయ్య సినిమాల్లో కనిపించిన ఐటెం బాంబుల తరహాలోనే ఈసారి కూడా ఒక ప్రముఖ క్రేజీ కథానాయికను రంగంలోకి దించనున్నారా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఈ పాటలో డ్యాన్స్ చేయబోయే భామ ఎవరు, దీని చిత్రీకరణ ఎప్పుడు ప్రారంభమవుతుందనే విషయాలపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. వృద్ధి సినిమాస్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రాన్ని బాలకృష్ణ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్, ఎమోషన్స్, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్నారు. ఎలాంటి రూమర్లకు తావులేకుండా ఈ సినిమాను డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

ఆ నిర్ణయానికి గర్వపడుతున్నా

‘స్త్రీ 2’ బ్లాక్ బస్టర్ హిట్ అయిన తర్వాత చాలా పెద్ద సినిమా అవకాశాలు వచ్చినా.. సరైన కథ దొరికే వరకు ఎదురుచూడాలనుకున్నా” అని అంటున్నారు బాలీవుడ్ కథానాయిక శ్రద్ధా కపూర్. ఇటీవలే ఇన్‌స్టా వేదికగా అభిమానులతో ముచ్చటించిన శ్రద్ధకు.. కెరీర్‌లో ముందుకు వెళ్లాలనుకునే య-ువతకు మీరిచ్చే సలహా ఏంటి? అనే ప్రశ్న ఎదురైంది. దీనికి సమాధానంగా.. “నా అనుభవాన్నే చెబుతాను. ‘స్త్రీ 2’ తర్వాత నాకు చాలా సినిమా అవకాశాలు వచ్చాయి. భారీ పారితోషికం కూడా ఆఫర్ చేశారు. కానీ మనసుకు నచ్చిన కథ దొరికే వరకు ఓపికగా ఎదురుచూడాలని నిర్ణయించుకున్నా. ఆ నిర్ణయం తీసుకున్నందుకు ఇప్పుడు గర్వపడుతున్నా. మీ మనసు చెప్పేది వినండి. కొన్నిసార్లు అది కష్టంగా అనిపించినా.. చివరికి తగిన ఫలితం ఉంటుంద”ని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం శ్రద్ధా కపూర్ నటించిన ‘ఈథా’ డిసెంబరు 4న రానుంది.



Printed, Published and Owned by **V SAMPATH,** and Printed at Sharada Printers, H.No 1-6-6, Shastri Road, Karimnagar, Dist: Karimnagar -505001,Telangana State, and Published from 8-5-137, Gayathri Nagar, Karimnagar (Karimnagar District) 505001,Telangana State. **Editor: V SAMPATH. RNI NO : TELTEL/2023/89146** Email: shenarthimedia@gmail.com. Phone No: **9391343644**